
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శనివారం 30, ఆగస్టు, 2025







జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

తల్లితండ్రుల త్యాగాలు

## వృధా కాకుండా విద్యనభ్యసించాలి

కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే..

డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్

2లో







- సాదా బైనమా ఫైల్ల బూజు దులుపుతున్న రెవెన్యూ సిబ్బంది
- రైతుల్లో వెల్లివిరిసిన ఆనందం

# అటక నుండి దిగిన సాదాబైనామ ఫైల్లు

వివరాలు 2 లో..

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : కోర్టు కేసుతో అటకెక్కిన సాదా బైనమా ఫైల్లను తాజా కోర్టు వారి ఆదేశాలతో తాహసిల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది సాదా బైనమా ఫైల్ల బూజు వదిలించడంలో నిమగ్నమవడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తెల్లకాగితం, అగ్రిమెంట్ ఫారాలు ద్వారా రాసుకున్న భూమి కొనుగోలుకు సంబంధించి సుదీర్ఘకాలంగా ఎదురు చూస్తున్నా రైతులకు ఆశ నెరవేరే సమయం ఆ సన్నమైంది. 20 20 లో మీసేవ ద్వారా సాదాబైనామలో అర్హత పొందేందుకు పెనుబల్లి మండలంలో 14,335 మంది రైతులు దరఖాస్తు చేసుకున్నారు. అప్పట్లో ఈ వివాదం కోర్టు పరిధిలో ఉండటంతో సాదాబైనామా క్రమబద్ధీకరణ నిలిచిపోయింది. ఇటీవల సాదా బైనామా పట్ల కోర్టు సానుకూల తీర్పు వెలువరించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇందులో భాగంగా అప్పట్లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తులన్నీ రెవిన్యూ శాఖ మూటలు కట్టి అట్టి దరఖాస్తులను భద్రపరిచింది భద్రపరిచింది.

- నాడు బి ఆర్ఎస్ హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ
- పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు

## అక్రమకేసులు కాదు
## అభివృద్ధిపై దృష్టి పెట్టండి



6లో



- గాలికి తిరుగుతున్న విద్యార్థులు,
- పట్టించుకోని విద్యాశాఖ
- ఉపాధ్యాయుడు లేకపోవడంతో పాఠశాల బంద్


# పాఠశాలకు ఉపాధ్యాయుడు డుమ్మా

వివరాలు 2 లో..

ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)- గిరిజన ఏజెన్సీ ప్రాంతంలో విద్య వ్యవస్థ నల్లేరు మీద నడకలా మారింది. దానికి తోడు ఉపాధ్యాయులు పాఠశాలకు డుమ్మా కొడుతూ గైర్హాజరు అవుతుండడంతో ఏజెన్సీలో విద్య వ్యవస్థ విద్యార్థుల భవిష్యత్తు అగమ్య గోచరంగా మారిపోయింది. ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లకు ఫేస్ రికగ్నిషన్ వచ్చిన వారి సొంత అవసరాల నిమిత్తం సెలవు పెట్టగా ఆ పాఠశాల విద్యార్థులకు విద్య బోధనా అందించేందుకు డిప్యూటేషన్ పై మరొక ఉపాధ్యాయుడిని పంపించాల్సి ఉండగా విద్య వ్యవస్థ హస్తవ్యవస్థంగా కొనసాగుతుంది. మండల పరిధిలోని కిచ్చనపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు గురువారం ఒక్కరోజు పాఠశాలకు సెలవు పెట్టాడు.

2వ పేజీలో...

# ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీల చెలగాటం



వివరాలు 2 లో..

అశ్వారావుపేట ఏజెన్సీ ప్రాంతంలో నిర్లక్ష్య వైద్య పద్ధతులు

అశ్వారావుపేట ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)- ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఎక్కువసేపు క్యూలలో నిలబడాలి, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఫీజులు, టెస్టులు తప్పవని భావించే ప్రజలు ఆర్ఎంపీలను సులభమైన ప్రత్యామ్నాయంగా ఎంచుకుంటున్నారు. గ్రామాల్లో ఎప్పుడైనా తలుపు తడితే అందుబాటులో ఉండటం, పిలిస్తే ఇంటికే వచ్చి సేవలందించడం వంటి కారణాలతో ఆర్ఎంపీలపై ఆధారపడుతున్నారు. అయితే ఈ సౌకర్యం వెనుక ప్రాణాంతక ప్రమాదం దాగి ఉందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అశ్వారావుపేట మండలంలో ఆర్ఎంపీల ఇష్టారాజ్యం రోజురోజుకు పెరుగుతోంది. వైద్య అర్హతలు లేని వ్యక్తులు ఆర్ఎంపీ ముసుగులో క్లినిక్‌లు నడుపుతూ అమాయక రోగులపై స్టెరాయిడ్ ఇంజక్షన్లు, యాంటీబయాటిక్స్, సలైన్లు నిర్లక్ష్యంగా వాడుతున్నారు. చిన్న ఆరోగ్య సమస్యలకు సరిపోతాయని భావించి ప్రజలు వారిని నమ్ముతుంటే, ఈ నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని కొందరు ఆర్ఎంపీలు ప్రాణాలతో ఆటలాడుతున్నారు.

## అమేజాన్‌కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థిని



ఖమ్మం, సూర్య బ్యూరో : ప్రముఖ అంతర్జాతీయ సంస్థ అమెజాన్‌కు తమ విద్యార్థిని షేక్. పర్వీన్ తభస్సుమ్ ఎంపికైనట్లు యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు.

2లో

సూర్య
www.suryaa.com
శనివారం 30, ఆగస్టు, 2025

# అటక నుండి దిగిన సాదాబైనామా ఫైల్లు

మొదటి పేజీ తరువాయి

కోర్టు తీర్పు అనుకూలంగా వెలువడటంతో రెవెన్యూ శాఖ అట్టి ఫైళ్లను బూజు దులిపి దరఖాస్తులను పరిశీలించి రెవిన్యూ గ్రామాల వారీగా సిబ్బంది క్రమ సంఖ్యలో దరఖాస్తులను పెడుతున్నారు. ఇదిలా ఉండగా జూలై నెలలో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో గ్రామ సభలో నిర్వహించగా మండలంలో 5,135 దరఖాస్తులు భూములకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకున్నారు. అందులో 3,175 దరఖాస్తులు సాదాబై నామ క్రమబద్దీకరణ కొరకు కొందరు రైతులు దరఖాస్తు చేసుకున్నారు. రెవెన్యూ సిబ్బంది పెనుబల్లి తాసిల్దార్ ఎస్ వి నారాయణమూర్తి ఆదేశాలతో 2020 లో దరఖాస్తులను 2025లో గ్రామ సభల ద్వారా చేసుకున్న దరఖాస్తులను క్రమ సంఖ్యలో పెడుతున్నారు. కోర్టు తీర్పు ప్రచారమాధ్యాల్లో 2020లో చేసుకున్న దరఖాస్తులకు మాత్రమే సాదా బైనామా క్రమబద్దీకరణకు అవకాశం ఉందనే వార్తలు వెలువడటంతో అప్పట్లో దరఖాస్తు చేసుకోని కొందరు రైతులు 2025 లో దరఖాస్తు చేసుకున్న కొందరు రైతులు ఆందోళనలో ఉన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నారాయణమూర్తి మాట్లాడుతూ రెవిన్యూ శాఖ నుంచి ఆదేశాలు వచ్చిన తర్వాత అందులో మార్గదర్శకాలు ఉంటాయని వాటిని పరిశీలించి జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం దరఖాస్తులను పరిశీలిస్తామని అన్నారు. పై నుండి ఆదేశాలు రాకముందే రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని ఆయన తెలిపారు. 2020 నాటి దరఖాస్తులకు నోటీసులు జారీ చేసేందుకు సిబ్బంది అంతా సిద్ధం చేస్తున్నారని రెవెన్యూ గ్రామాల వారీగా ప్రతి దరఖాస్తుదారుడికి నోటీసులు జారీ చేయటం జరుగుతుందని పైనుంచి వచ్చే ఆదేశాల ప్రకారం మాత్రమే జరుగుతాయని ఆయన అన్నారు.

# తల్లితండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యనభ్యసించాలి






### కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు సాధ్యమే..

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

### డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఓరియంటేషన్

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్)-** తల్లిదండ్రుల త్యాగాలు వృధా కాకుండా విద్యార్థులు చదువును అభ్యసించి,ఉన్నత స్థాయికి చేరాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ అన్నారు. శుక్రవారం డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ఆడిటోరియంలో నిర్వహించిన ఇంజనీరింగ్ ,బిఎస్సి మొదటి సంవత్సరం విద్యార్థుల ఓరియంటేషన్ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ వి రామచంద్ర, జియాలజీ ప్రొఫెసర్ డాక్టర్ మల్లికార్జున రెడ్డితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నత విద్య కోసం ఇంటి నుండి దూరంగా పంపే సమయంలో అనేక అపోహలు కలిగి ఉంటారని, ఎలాంటి అపోహలు ఉంచకుండా విద్యార్థులను స్వేచ్ఛనిచ్చి చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు. విద్యార్థులు కష్టపడి చదివితే ఉన్నత స్థానాలు మంచి పేరు సంపాదించగలరని ఆయన సూచించారు.ప్రతి సంవత్సరం ఇంజనీరింగ్ డే ను అందరం ఘనంగా నిర్వహిస్తామని మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాల లేసి నివాళులు అర్పిస్తామన్నారు. కానీ ఆయన ఏ కళాశాల నుండి విద్యనభ్యసించారు, వారి యొక్క గురువులు గురించి ఎవరికీ తెలియదని ఆయన తెలిపారు.1861లో కర్ణాటకలో జన్మించి ఇంజనీరింగ్ లో ప్రతిభ కనబరిచి దేశానికై గర్వకారణమైన అనేక ప్రాజెక్టులను రూపొందించారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆధునిక సదుపాయాలు లేనప్పటికీ ఆయన కృషి, నిబద్ధతే నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని కలెక్టర్ తెలిపారు.విద్యార్థులు పుస్తకాలతో పాటు ప్రత్యక్ష అనుభవాల ద్వారా నైపుణ్యాన్ని సాధించాలని ఆయన తెలిపారు. విద్యార్థులకు ఆయన తాను విద్యార్థి దశలో అనుభవాలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా యూనివర్సిటీలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆధునిక వసతి గృహాలు, ల్యాబ్లు ఆడిటోరియం, క్రీడా మైదానం వంటి సదుపాయాలు కల్పించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ భద్రాద్రి జిల్లాలో స్థాపించడానికి గల కారణం జిల్లాలో కోల్ మైన్స్, హెవీ వాటర్ ప్లాంట్, వేడి నీటి గుంతలు వంటి జియోలాజికల్ వైవిధ్యం ఉండటం వలన ఈ యూనివర్సిటీ ఇక్కడ స్థాపించడం జరిగిందని దీని ద్వారా విద్యార్థులు జియాలజీలో ప్రత్యక్షంగా అధ్యయనం చేయడం ద్వారా నైపుణ్యం సాధించవచ్చు అని తెలిపారు. విద్యను అభ్యసించిన అనంతరం దేశ విదేశాల్లో విస్తృతంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ జగన్మోహన్ రాజు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ రాము, కళాశాల ప్రొఫెసర్లు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో మౌలిక సదుపాయాలను పరిశీలించిన ఎంపీడీఓ రవి

### పాఠశాలల ప్రస్తుత పరిస్థితులపై కలెక్టర్ కు నివేదిక



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** మండలంలోని పలు గ్రామాల పాఠశాలలను జూలూరుపాడు ఎంపీడీవో తాళ్లూరి రవి పరిశీలించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూలూరుపాడు మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలు టాయిలెట్స్,పాఠశాల విద్యుత్ కరణను పరిశీలించడం జరిగిందని, మండలంలోని 12 ప్రాథమిక పాఠశాలలు వినోభానగర్, బొజ్యతండా, రేగళ్లతండా ,వీరభద్రపురం, అనంతారం ,గంగారం తండా, మద్దుల గూడెం, పెద్దతండ, లైన్ తండా, దండుమిట్ట తండా, జడల చింత, బచ్చల కోయగూడెం గ్రామాల పాఠశాలలను మండల విద్యాశాఖ అధికారి జూంకిలాల్ తో కలసి పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాలల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక కలెక్టర్ కు పంపడం జరుగుతుందని ఎంపీడీఓ తాళ్లూరి రవి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ తులసిరామ్, తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణిలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు



**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాల ప్రాంగణంలో హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ 120వ జన్మదినాన్ని పురస్కరించుకొని, జాతీయ క్రీడా దినోత్సవంలో భాగంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేశారు. ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తిని అలవర్చుకొని శారీరకంగా, మానసికంగా ,ధృడంగా వుండాలని త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాలల డైరెక్టర్ గొల్లపూడి జగదీశ్, సి.ఆర్.ఓ. కాట్రగడ్డ మురళీ కృష్ణ, ప్రిన్సిపాల్స్ వి.సూర్యనారాయణ మూర్తి, శ్రీనివాస్ సింగ్, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్, ఫాతిమా, నాగరత్నం, శ్రీనివాస్ రెడ్డి, పి.ఈ.టిలు పాల్గొన్నారు.

# పాఠశాలకు ఉపాధ్యాయుడు డుమ్మా

మొదటి పేజీ తరువాయి

దీంతో కాంప్లెక్స్ హెచ్ఎం డిప్యూటేషన్ పై మరొక ఉపాధ్యాయుడిని ఆ పాఠశాలకు పంపించాల్సి ఉంది. కాని అంగన్వాడి టీచర్‌ని చూసుకోమని హెచ్ ఎం చెప్పారు. ఇది ఇలా ఉండగా సదరు ఉపాధ్యాయుడు శుక్రవారం కూడా కాంప్లెక్స్ హెచ్ఎం కు చెప్పకుండా పాఠశాలకు దుమ్మా కొట్టడం జరిగింది. దీంతో రెండు రోజుల నుంచి విద్యార్థులు పాఠశాలకు వచ్చి గాలిగా తిరుగుతూ ఆటపాటలాడుతూ మధ్యాహ్నం వరకు కాలాన్ని గడిపి పాఠశాలకు తలుపులు వేసి ఇంటికి వెళ్ళిపోతున్న పరిస్థితి కనబడుతుంది. మండల కేంద్రంలో విద్య వ్యవస్థను అస్తవ్యవస్థంగా కొనసాగిస్తున్న ఉపాధ్యాయుల పై విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### విద్యార్థుల తల్లిదండ్రుల వివరణ

మా పాఠశాల ఉపాధ్యాయుడు ఒక్కరోజు సెలవు పెట్టగా మరొక రోజు దుమ్మ కొట్టడం జరుగుతుందని తెలిపారు. దీంతో కాంప్లెక్స్ హెచ్ఎం గానీ, విద్యాశాఖ ఎంఈఓ ఉపాధ్యాయుడు సెలవు పెట్టిన సమాచారం తెలిసో తెలియకపోవడంతో డిప్యూటేషన్ పై ఉపాధ్యాయులను పంపించాల్సి ఉండగా మా పాఠశాలకు రెండు రోజుల నుంచి ఉపాధ్యాయుడు రాకపోవడంతో పాఠశాలకు విద్యార్థులే వచ్చి తలుపులు తీసి ఆటపాటలాడుతూ గాలిగా తిరుగుతు కాలాన్ని గడుపుతూ ఇంటికి వస్తున్నారని తెలిపారు.

### ఎంఈఓ కొమరం శాంతారావును వివరణ కోరగా...

మర్కోడు కాంప్లెక్స్ తమ పరిధి కాదని అక్కడి కాంప్లెక్స్ హెచ్ఎం ను అడగండి అని సమాధానం ఇచ్చారు.

### మర్కోడు కాంప్లెక్స్ హెచ్ఎం బాబూలాల్ వివరణ

గురువారం ఉపాధ్యాయుడు సెలవు పెడుతున్నానని చెప్పడంతో ఫస్ట్ రోజు అంగన్వాడి టీచర్ ని విద్యార్థులను చూసుకోమని చెప్పామన్నారు. మరొక రోజు శుక్రవారం ఉపాధ్యాయుడు సెలవు పెట్టిన సంగతి తనకు తెలియదని సమాధానం ఇచ్చారు.

# ప్రజల ప్రాణాలతో ఆర్ఎంపీల చెలగాటం

మొదటి పేజీ తరువాయి

### డబ్బు కోసం ప్రాణాలతో వ్యాపారం:

స్థానికుల ఆరోపణ ప్రకారం, కొందరు ఆర్ఎంపీలు రోగులను ఉద్దేశపూర్వకంగా ప్రైవేట్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తూ అధిక కమిషన్లు వసూలు చేస్తున్నారు. ప్రజల ప్రాణాల కంటే డబ్బుకే ప్రాధాన్యం ఇస్తున్నారని బాధితులు వాపోతున్నారు. చిన్నపిల్లలకు ఇంజక్షన్లు ఇవ్వడమే ప్రమాదమని వైద్య నిపుణులు చెబుతున్నప్పటికీ, అశ్వారావుపేటలోని కొందరు ఆర్ఎంపీలు నిర్లక్ష్యంగా ఇంజక్షన్లు ఇస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### నిర్లక్ష్యం బహిర్గతం చేసిన ఘటనలు:

ఇటీవల ఛాతి నొప్పితో ఒక వ్యక్తి ఆర్ఎంపీ వద్దకు వెళ్లగా, గ్యాస్ నొప్పిగా తప్పుడు నిర్ధారణ చేసి ఇంజక్షన్లు ఇచ్చారు. అనంతరం పరిస్థితి విషమించడంతో విజయవాడ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే ఆయన మృతి చెందారు. ఈ సంఘటనతో మృతుని కుటుంబం కన్నీటిలో మునిగిపోయింది. మరొక వ్యక్తి చికిత్స పేరుతో ఆర్ఎంపీ వద్ద డబ్బు మొత్తం ఖర్చు చేసి ప్రస్తుతం చావుబతుకుల మధ్య ఊగిసలాడుతుండగా, దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నాడు.

### అధికారులు ఎందుకీ మౌనం?:

మండలంలో వందలాదిమంది ఆర్ఎంపీలు ఎలాంటి నియంత్రణ లేకుండా వైద్యం కొనసాగిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతం కావడంతో అమాయక ప్రజలు ఈ ముసుగులో దోపిడీకి గురవుతున్నారు. ప్రాణాలను సైతం పణంగా పెడుతున్నారు. దీనిపై చర్యలు తీసుకోవాల్సిన జిల్లా వైద్య అధికారులు మాత్రం మౌనం వహించడంతో ప్రజలు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అర్హతలేని, నియమాలు పాటించని, ప్రాణాలతో వ్యాపారం చేస్తున్న ఆర్ఎంపీలను గుర్తించి వెంటనే వేటువేసి, కఠిన శిక్షలు విధించాలి. ఇప్పటికైనా అధికారులు మేల్కొని చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# అమేజాన్ కు ఎంపికైన యస్.బి.ఐ.టి. విద్యార్థిని

మొదటి పేజీ తరువాయి

లేఆఫ్స్ జరుగుతున్న ప్రస్తుత తరుణంలో కూడా ఉద్యోగం సాధించడం తమ కళాశాలకు గర్వకారణం అని తెలిపారు. కష్టపడి చదివితే తప్పక విజయం సాధిస్తారని అందుకు పర్వీన్ తభస్సుమ్ ఒక ఉదాహరణ అని తెలిపారు. కొలాబెరా డిజిటల్ సంస్థకు క్లైంట్గా ఉన్న అమేజాన్కు క్యాటలాగ్ స్పెషలిస్టా తమ విద్యార్థిని ఎంపికవడం గర్వించదగ్గ విషయంగ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జె. ధాత్రి తెలిపారు. విద్యార్థులకు మొదటి సంవత్సరం నుండే ట్రైనింగ్స్ అందించడం వల్ల ఇది సాధ్యమైందని, ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక పర్యవేక్షణ కలిగి ఉంటామని అందువల్లనే ప్లేస్మెంట్స్ విషయంలో హైదరాబాద్కు ధీటుగా పోటీపడగలుగుతున్నామని తెలిపారు. క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్, ప్రాబ్లమ్ సాల్వింగ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ఆప్టిట్యూడ్ వంటి వివిధ అంశాలపై ట్రైనింగ్ అందించడం ద్వారా అంతర్జాతీయ కంపెనీలకు తమ విద్యార్థులు ఎంపికవుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. క్యాటలాగ్ స్పెషలిస్టా తొలుత 3.50 లక్షల వార్షిక ఆదాయంగ అందుకుంటుందని తెలిపారు. కృత్రిమ మేధ వల్ల ఉద్యోగాల కొంత కంటే కొత్త ఉద్యోగాలు సృష్టింపబడతాయని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఎంపికైన పర్వీన్ తభస్సుమ్ ను కళాశాల యాజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, డా|| జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 30, ఆగస్టు, 2025

# అంకంపాలెం ఆశ్రమ పాఠశాలలో గణపతి నవరాత్రి వేడుకలు



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల పరిధిలోని అంకంపాలెం బాలికల ఆశ్రమ పాఠశాలలో వినాయక చవితి సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది గణేష్ విగ్రహాన్ని ప్రతిష్టించి నిత్యం పూజా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు శారద ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థినిలు ప్రత్యేక పూజ కార్యక్రమాలలో పాల్గొంటూ కొలువుతీరిన గణనాధుడికి పూలు పళ్ళతో అలంకరించి పూజా కార్యక్రమాలను చేసారు. ఆశ్రమ పాఠశాలలో చదివే విద్యార్థినిలకు విద్యతోపాటు చిన్ననాటి నుండే దైవాత్మికం కార్యక్రమాలను అలవాటు చేసే దిశలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది చేస్తున్నటువంటి కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు శారద తో పాటు పీఈటి నాగమణి, తదితర ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# వసతి గృహాలను సందర్శించిన ఇంటలిజెన్స్..



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ వసతి గృహం, వెనుకబడిన తరగతుల వసతి గృహం, మహాత్మ జ్యోతిబా పూలే బీసీ బాలుర డిగ్రీ గురుకులంను శుక్రవారం నియోజకవర్గ ఇంటలిజెన్స్ అధికారులు నున్న శ్రీనివాస్, విజయ్ కుమార్ సందర్శించారు. ఈ సందర్భంగా వారు వసతి గృహాల్లోని వంటగదిని, స్టోర్ రూమ్, వంటలను పరిశీలించారు. అనంతరం డిగ్రీ కళాశాల విద్యార్థులతో కలిసి భోజనం చేసి సంతృప్తి చెందారు. వసతి గృహాల్లో ఏమైనా సమస్యలుంటే తెలుసుకొని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్ళాం అని తెలిపారు. వారి వెంట ఎస్టీ హాస్టల్ వార్డెన్ వీరన్న, బిసి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ బురాన్, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# శ్రీ వరసిద్ధి వినాయక చవితి మండపం వద్ద అన్నదానం





**ఆళ్లపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** శ్రీ వరసిద్ధి వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని మండల పరిధిలోని మర్కోడు గ్రామపంచాయతీ జిన్నెలగూడెం గ్రామంలో ఏర్పాటుచేసిన గణేశుని మండపం వద్ద భక్తులు పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. తదనంతరం విగ్రహ నిర్వహణ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడో రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వేమూరి రవికుమార్, మమత దంపతుల ఇరువురిని విగ్రహ దాతలను గ్రామ పెద్దలు వేమూరి రాంబాబు, చిట్టిమల్ల బాబు, వేమూరి సత్యం కమిటీ సభ్యుల ప్రోత్సాహంతో ఘనంగా వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సత్యం, వెంకట్రావు, సుధాకర్, రవి, హరిబాబు, నరసింహారావు, బిక్షం, తిరుపతి, వెంకన్న, వసంతరావు, విజయ్, నిఖిల్ నవీన్, సాయి, అరవింద్,అఖిల్, దిలీప్,యశ్వంత్, ప్రవీణ్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ క్రీడ, తెలుగు భాషా దినోత్సవం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** హాకీ దిగ్గజ, మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర గురుకుల డిగ్రీ, జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం, గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకొని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ప్రిన్సిపాల్ షేక్ బురాన్ మాట్లాడుతూ మేజర్ ధ్యాన్ చంద్ భారత్ ఆర్మీకి చేసిన సేవలను వివరించారు. భారత హాకీ జట్టుకు అతను అందించిన విజయాలు, సాధించిన పథకాలు, ఒలంపిక్స్ లో భారత్ జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయడం పథకాలు సాధించడం లో ఆయన పాత్ర కీలకమన్నారు. విద్యార్థులు ఒలంపిక్స్లో పాల్గొనే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. తెలుగు భాషకు వాడుక భాష ఉద్యమాన్ని నడిపిన ప్రముఖుడు గిడుగు వెంకట రామమూర్తి అని, తెలుగు భాష గొప్పదనంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎటిపీ రాంబాబు, డిప్యూటీ వార్డెన్ మధు, పిడి డాక్టర్ రఘువరన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7న జరిగే కాంట్రాక్టు కార్మికుల సదస్సును జయప్రదం చేయండి



**ఎఫ్ టియూ జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు**

**సదస్సు ప్రచార పోస్టర్ల ఆవిష్కరణ**

**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్న్యూస్) –** కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్, స్కీం కార్మికులను పర్మినెంట్ చేసి కనీసవేతనం నెలకు రూ. 26వేలు అమలుచేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 7న హైదరాబాదులో జరిగే ఐఎఫ్టియు సదస్సును జయప్రదం చేయాలని ఐఎఫ్టియు జాతీయ ఉపాధ్యక్షులు సాదినేని వెంకటేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఇల్లెందు ఐఎఫ్టియు కార్యాలయంలో సదస్సు ప్రచార పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికులకు ఉద్యోగ, ఉపాధి భద్రత, పనిస్థలాల్లో రక్షణ, సమానపనికి సమాన వేతనం, ఎనిమిది గంటలపని అమలుచేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టు కార్మికులతో పాటు ఆశ, అంగన్వాడి మిడ్డే మీల్స్, గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ కార్మికులతో ప్రభుత్వాలు వెట్టిచాకిరి చేయిస్తూ శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆయన విమర్శించారు. ఈ సమస్యల పరిష్కారానికై సెప్టెంబర్ 7న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరుగు సదస్సుకు వివిధరంగాల కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కొక్కుసారంగపాణి, జె.సీతారామయ్య, జిల్లా సహాయకార్యదర్శి ఎండి. రాసుద్దీన్, జిల్లా ఉపాధ్యక్షులు డి.ప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, ఏరియా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రావూరి ఉపేంద్రరావు, మోహన్రావు, నాయకులు సింగారపు శ్రీను, టియుయం చారి, పల్లి సుధాకర్, నూనెశ్వరరావు, మహేందర్, మురళి తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ క్రీడా కీర్తి పతాక ధ్యాన్ చంద్

**విద్యార్థులకు భాషాభిమానం ఉండాలి**

**కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య**



**ఇల్లందు ఆర్సి, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందు మేజర్ ధ్యాన్ చంద్ జన్మదిన సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవ కార్యక్రమం ను కళాశాల గేమ్స్ అండ్ స్పోర్ట్స్ కన్వీనర్ డాక్టర్ జి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కళాక్షల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వైఫ్ చిన్నప్పయ్య ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం అయన మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో భారత జాతీయ క్రీడ హాకీ కి కీర్తి తీసుకువచ్చిన ధ్యాన్ చంద్ స్మరించుకోవడం, మనం క్రీడలకు ఇచ్చేటువంటి ప్రాధాన్యతను తెలియజేస్తుందన్నారు. క్రీడా రంగానికి ముఖ్యంగా జాతీయ క్రీడా హాకీ కి చేసిన సేవలను స్మరిస్తూ వారి త్యాగాన్ని భారతదేశం పట్ల వారికి ఉన్న దేశభక్తిని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ విద్యార్థులకు తెలియజేశారు.

**విద్యార్థులకు భాషాభిమానం ఉండాలి "**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇల్లందులో గిడుగు వెంకట రామమూర్తి జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ వై చిన్నప్పయ్య రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించిన అనంతరం మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కూడా అమ్మ ఒడిలో నుండే తమ మాతృభాషను నేర్చుకుంటారని విద్యను నేర్చుకునేటువంటి క్రమంలో ప్రతి విద్యార్థికి భాషాభిమానం ఉండాలని, గిడుగు రామ్మూర్తి శ్రీకాకుళం జిల్లాలో గ్రాంథిక భాషలో కాకుండా సరళమైన తెలుగు భాషలో ప్రజలు మాట్లాడాలని సవర తెగ ప్రజల భాషాభివృద్ధికి చేసిన త్యాగాన్ని, సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి ప్రభాకర్ రావు, డాక్టర్ బి శ్రీదేవి, డాక్టర్ బి నాగేశ్వర్ రావు, డాక్టర్ రాకేష్ శ్రీరామ, డాక్టర్ ఎం వెంకటేశ్వరరావు, డాక్టర్ జి శేఖర్, టి రాజు, బి సరిత, టి సురేందర్, ఎస్ ఈశ్వర్, బి కరుణాకర్, డి వెంకటేశ్వర్లు వై సుజాత తదితరులు పాల్గొన్నారు.

# త్వైకండోలో మెడల్స్ సాధించిన విద్యార్థులు



**చుంచుపల్లి,సూర్య(మేజర్ న్యూస్)–** మేజర్ ద్యానచంద్ జయంతి సందర్భంగా కొత్తగూడెం పట్టణంలోని ప్రకాశం స్టేడియంలో జిల్లా యువజన,క్రీడా శాఖ ఆధ్వర్యంలో జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా జిల్లా తైక్వాండో క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో కొత్తగూడెం తైక్వాండో క్రీడాకారులు అండర్ –9 గర్ల్స్ లో హఫ్సా ఫాతిమా బంగారు,పి.అధితి ప్రియ రజత,డి.భవంతి కాంస్య,అండర్ –10 లో కె.సహస్ర బంగారు,ఎల్ నాగ జేశ్విత రజత,పుండరీకాక్ష కాంస్య,అండర్ –11 జి.మన్విత బంగారు,జె ప్రశాంతి రజత,ఎస్.కె సైమా కాంస్య పతకాలు సాధించినట్లు తైక్వాండో కోచ్ లు ఎం.డీ.షమీఉద్దిన్, రమేష్ లు తెలిపారు. పథకాలు సాధించిన క్రీడాకారులను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మెడల్స్ ప్రధానం చేసి క్రీడాకారులను అభినందించి,భవిష్యత్తులో ఇంకా సాధన చేసి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించి జిల్లాకు పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్,బాక్సింగ్ జిల్లా చీఫ్ ప్యాట్రన్ యెర్రా కామేష్,యాకూబ్ మాస్టర్,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదు

**రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించాలి**

**విద్యార్థులకు నాణ్యమైన భోజనం, మౌలిక వసతులు కల్పించాలి**

**పిడియస్ యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ**






**ఇల్లందు టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా విద్యారంగ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వానికి సోయిలేదని పిడియస్యూ రాష్ట్ర అధ్యక్షులు కాంపాటి పృథ్వీ అన్నారు. శుక్రవారం పిడిఎస్యు విద్యార్థి పోరుబాటయాత్ర ఇల్లెందుకు చేరుకున్న సందర్భంగా పట్టణంలో విద్యార్థులు స్వాగతం పలుకుతూ భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణలో గడిచిన పది సంవత్సరాల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యను విధ్వంసం చేశారని అందుకే తెలంగాణ సమాజమంతా ఏకమై కెసిఆర్ ని గద్దెదించారని కెసిఆర్ పై ఉన్న వ్యతిరేకతను మూటగట్టుకొని అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి విద్యారంగాన్ని అభివృద్ధి చేయకుండా కమిషన్ల పేరుతో కాలయాపన చేస్తూ ప్రభుత్వవిద్యను మరింత సంక్షోభంలోకి నెట్టేస్తున్నారని రెండు సంవత్సరాలు గడిచిన నేటికీ విద్యాశాఖ మంత్రిని నియమించకపోవడంతో కాంగ్రెస్ అసమర్ధ ప్రభుత్వంగా ప్రఖ్యాతి తెచ్చుకుందని వారు అన్నారు. స్కూల్ స్థాయి నుండి యూనివర్సిటీల స్థాయివరకు ప్రభుత్వవిద్యను అస్తవ్యస్తంగా మారుస్తూ దిశానిర్దేశం లేకుండా గందరగోళానికి గురిచేస్తూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలో సౌకర్యాలు కల్పించకుండా ప్రభుత్వ విద్యను పాతరేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో విద్యార్థులకు స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ ఇవ్వకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా నేతలు మునిగెలా శివప్రశాంత్, సాయికుమార్ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెంలో ఏర్పాటు చేసిన షెడ్యూల్ కులాల వసతిగృహాలు అపరిశుభ్రంగా ఉండి మురికివాడల్లా మారిపోయాయని, విద్యార్థులకు కాస్మోటిక్ డైట్ చార్జీలు ఇవ్వకుండా కాలం యల్లతీస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మరుగుదొడ్లకు కనీసం డోర్లు కూడా లేవని, రక్షిత మంచినీరు విద్యార్థులకు అందించే పరిస్థితి లేదని, వర్షాకాలంలో విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందుతున్న క్రమంలో కనీసం మెడికల్ క్యాంపులు కూడా నిర్వహించలేని పరిస్థితుల్లో ఐటీడీఏ విద్యాశాఖ ఉందన్నారు. విద్యాశాఖ కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి సూచించిన అంశాలు ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకానికి మెనూచార్జీలు పెంచి నాణ్యమైన భోజనాన్ని అందించాలని పెండింగ్ చార్జీలు విడుదల చేయాలని, ప్రైవేట్ పాఠశాలలలో ఫీజునియంత్రణ చట్టం చేయాలని ప్రభుత్వ పాఠశాలలో సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. పిడియస్యూ విద్యార్థి పోరుబాటయాత్రకు సంఘీభావంగా టియుసిఐ జిల్లా కార్యదర్శి యాకూబ్ శావలి సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల ప్రణాళికలో రాసుకున్న బద్దంగానైన కనీసం 15శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు రామ్ చరణ్, అబ్దుల్ గని, విష్ణువర్ధన్, జార్జ్, సంధ్యా, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# తాటిపల్లి శంకరబాబు ఆధ్వర్యంలో ఘనంగా గణేష్ ఉత్సవములు





**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్న్యూస్) -** పట్టణపరిధిలోని గణేష్ బస్తీలో గల తాటిపట్టి శంకర్ బాబు ఇంటి వద్ద వారి మిత్రబృందంతో కలిసి గణేష్ ఉత్సవములు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తాటిపల్లి శంకర్ బాబుతో అయితా ప్రకాష్, సంకా శ్రీనివాస్, పసుమర్తి శ్రీనివాస్, బోగా శ్రీనివాస్ దంపతులు శుక్రవారంను పురస్కరించుకొని పూజలు నిర్వహించారు. 3వ రోజు శ్రీ స్వామివారు లక్ష్మీగణపతి అలంకారంతో పూజలు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో కోనేరు పూర్ణచందర్రావు, కోనేరు సత్యనారాయణలు పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో అత్తులూరి ఉమామహేశ్వరరావు, గునిపాటి ఆనంద్, చారుగుండ్ల నాగేశ్వరరావు, బోగా నారాయణ, పల్లపోతు శ్రీనివాస్, సిహెచ్. రాము, కంభంపాటి రమేష్, అత్తులూరి రమేష్, మహేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నాటుకోడి ఇస్తేనే ఇందిరమ్మ ఇల్లు

**పంచాయతీ కార్యదర్శి డిమాండ్**



**అశ్వారావుపేట రూరల్,సూర్య (మేజర్ న్యూస్ ) -** రాష్ట్రంలో పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రవేశ పెట్టిన విషయం తెలిసిందే. అర్హులకు మాత్రమే ఇల్లు మంజూరు చేయాలని, ఎలాంటి అవకతకవకలు జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం హెచ్చరించింది. ఐతే ఒక అధికారి మాత్రం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల నుంచి నాటుకోడి,డబ్బులు డిమాండ్? చేస్తున్నారాని ఆరోపణలు వస్తున్నాయి. వివరాల్లోకి వెళితే అశ్వారావుపేట మండలం కన్నాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కావాలంటే తనకు నాటుకోడి దాంతోపాటు కొంత డబ్బులు ఇవ్వాలని డిమాండ్? చేస్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయమై కన్నాయిగూడెం గ్రామ పంచాయతీకి చెందిన ఇంద్రమ్మ ఇల్లు లబ్ధిదారులతో మాట్లాడి వివరాలు స్వీకరించగా..నాటుకోడి, కొంత డబ్బులు ఇస్తేనే బిల్లులు, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల మంజూరవుతాయని స్థానిక పంచాయతీ సెక్రెటరీ లంచం డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. మొదటి విడతగా డబ్బులు మంజూరు చేసినందుకు, రెండో విడత బిల్లు కోసం దరఖాస్తును ప్రాసెస్ చేయడానికి డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని బాధితులు తమ బాధని వ్యక్తపరుస్తున్నారు.

# విద్యార్థుల కోసం ఎక్కడైన, ఎంత దూరమైన కొల్లిఫౌండేషన్ సేవలు : కొల్లి కల్పనా చౌదరి

**కోయగట్టు పాఠశాల విద్యార్థులకు బ్యాగులు, నోటు పుస్తకాలు, స్టేషనరి పంపిణి**



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) -** గిరిజన ప్రాంతాలలోని పేద విద్యార్థులకు విద్యను అందించాలని పాల్వంచ మండలం కోయగట్టు గ్రామంలో డిఈఓ వెంకటేశ్వరచారి ప్రారంభించిన ప్రాథమిక పాఠశాలలో విద్యను అభ్యసించడానికి గుర్తించిన 45 మంది నిరుపేద విద్యార్థులకు అండగ మేమున్నామంటు ముందుకు వచ్చారు కొల్లి ఫౌండేషన్ వ్యవస్థాపకులు కల్పనా చౌదరి. కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ సహకారంతో కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కోయగట్టు పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, డ్రాయింగ్ బుక్స్, బ్యాగులు, నోటు పుస్తకాలతో పాటుగా స్టేషనరి ని అందించారు. ఈ సందర్భంగా కల్పనా చౌదరి మాట్లాడుతు కొల్లి ఫౌండేషన్ విద్యాభివృద్ధి పెంచేందుకు ఎల్లపుడు ముందుంటుందన్నారు. చదువుతోనే సమాజంలో అభివృద్ధి సాధ్యమవుతుందని, చదువుకుంటే ఏ రంగంలోనైనా రాణించగలరని ప్రతి ఒక్కరు విద్యను ప్రోత్సహించాలన్నారు. తల్లి తండ్రుల ఆశలు, ఆశయాలకు తగ్గట్లుగా పిల్లలు చదువుకోవాలని సూచించిన ఆమె పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు చేరితేనే చదువుకు సార్ధకత లభిస్తుందన్నారు. రాబోయే రోజుల్లో కూడ ప్రభుత్వంతో కలిసి విద్యార్థుల ప్రయోజనం కోసం పని చేసేందుకు సిద్ధంగా ఉన్నామని, భవిష్యత్ లో కోయగట్టు పాఠశాల పక్కా భవన నిర్మాణం కోసం సహాయం చేసేందుకు కృషి చేస్తామన్నారు. కోయగట్టు ప్రధానోపాద్యయులు మాట్లాడుతు పాఠశాలలో పిల్లల పరిస్థితి గురించి తెలిపిన వెంటనే స్పందించి మారుమూల ఏజెన్సీ ప్రాంతమైన కోయగట్టు గ్రామానికి సరైన రహదారి లేకపోయిన వచ్చి విద్యార్థులకు అండగా నిలిచిన కొల్లి ఫౌండేషన్ కొల్లి ఫౌండేషన్ కల్పనా చౌదరి, కాకతీయ కమ్యూనిటీ ఫౌండేషన్ గూడూరు సత్యనారాయణ, కో-ఆర్డినేటర్ రూప్లా నాయక్ లకు విద్యార్థులు, వారి తల్లితండ్రుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం గ్రామస్తులు కొల్లి కల్పనా చౌదరి ని శాలువాతో సత్కరించి సన్మానించారు.

# జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత కాలను అందుకున్నా న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** 13వ నేషనల్ స్పోర్ట్స్ డే, మేజర్ ధ్యాన్ చంద్ గాయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలు పరమానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో భాగంగా స్థానిక న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు హాకీ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనపరచి తృతీయ స్థానాన్ని చేజిక్కించుకున్నారు. విజేతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతులమీదుగా పతకాలను తీసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను కేఎల్ఆర్ విద్యా సంస్థల అధినేత్రి కె. నాగమణి, పాఠశాల ప్రిన్సిపల్ బి. సుమతి, అధ్యాపక బృందం అభినందించారు.

# విభిన్నవర్గాల మధ్య ఐక్యతకు గణేష్ ఉత్సవాలు దోహదం

**అన్నదానం మహొన్నతమైన సత్కార్యం**

**సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)-** స్నేహభావం, సమాజసేవ కలగలిపిన ఉత్సవాల ద్వారా ప్రజల మధ్య ఐకమత్యం పెరుగుతుందని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. పట్టణంలోని 30వ వార్డు దుర్గన్ బస్తీలో గణేష్ నవరాత్రుల సందర్బంగా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన, అన్నప్రసాద కార్యక్రమాన్ని శుక్రవారం అయన ప్రారంభించి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా సాబీర్ పాషా మాట్లాడుతూ గణేష్ నవరాత్రులు ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తాయని, సమాజంలో బలహీన వర్గాల ప్రజలకు అన్నదానం వంటి సేవా కార్యక్రమాలు చాలా అవసరమని, అన్నదానం అనేది అత్యున్నతమైన దానం, ఇది కేవలం భక్తి కార్యక్రమమే కాకుండా పేదవర్గాల తోడ్పాటు అందించే సత్కార్యం అని సాబీర్ పాషా పేర్కొన్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు కేవలం పండుగలకు పరిమితం కాకుండా సామాజిక సేవకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, మాజీ కౌన్సిలర్లు నేరెళ్ల సమైక్య, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, సిపిఐ పట్టణ నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, నాయకులూ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులకు ప్రతిభ పురస్కారాలు..

## -పతకాలు సాధించిన అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం- 2024 మరి యు నూతన సంవత్సరం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పోలీసు సేవా పతకాలలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అందించిన అత్యుత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పతకం పొందిన వారిలో ఎం. అబ్దుల్ రహీమాన్ (ACP wyra) పి.సత్యనా రాయణ (ఎస్సై IT Core) వున్నారు. అదేవిధంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన మరో నలుగురు పోలీసు అధికారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సేవా పతకాలు దక్కాయి..సేవాపతకం పొందిన వారిలో బి.వెంకటం



మణారావు (ఏఎస్సై), జె.వెంకటేశ్వర్లు (ఏఎస్సై), ఎన్.వెంకట రెడ్డి (ఏఎస్సై), మహోన్నత సేవ పతకం సాధించిన Sk.సయ్యద్ హుస్సేన్ (హెడ్ కానిస్టేబుల్)వున్నారు.ఈ నేపథ్యంలో శుక్రవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతుల మీదుగా అందజేసి అభినందించారు.

# పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా పకడ్బందీగా యూరియా సరఫరా..

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం సూర్య బ్యూరో**
యూరియా రైతులకు సక్రమంగా అందజేయడం కొరకు పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల ద్వారా సరఫరాకు పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని రైతు వేదికలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి, పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ ద్వారా సరఫరాకు చర్యలపై జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్యాక్స్ డైరెక్టర్లతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి ఆదేశాల ప్రకారం పాలేరు నియోజకవర్గ పరిధిలో పూర్తిగా ప్యాక్స్ ల ద్వారా యూరియా సరఫరాకు చర్యలు చేపట్టామన్నారు. యూరియా సకాలంలో, సక్రమంగా సరఫరా కు ప్రస్తుతమున్న ప్యాక్స్ కు అదనంగా



నియోజకవర్గంలోని కూసు మంచి మండలంలో 14, ఖమ్మం రూరల్ లో 7, నేలకొండపల్లి లో 2, తిరుమలాయపాలెం మండలంలో 10 క్రొత్తగా ఉప కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన అన్నారు. క్రొత్తగా ఏర్పాటుచేస్తున్న ఉప కేంద్రాల నిర్వహణకు ప్రత్యేక అధికారులను నియమిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఇప్పటికే ఉన్న 21 ప్యాక్స్ లకు అదనంగా క్రొత్తగా ఏర్పాటుచేసిన 33 ఉపకేంద్రాల ద్వారా యూరియా రైతులకు సక్రమంగా, సజావుగా అందేలా చర్యలు చేపట్టామన్నారు. 2500 ఎకరాలకు ఒక కేంద్రం చొప్పున ఆయా గ్రామ పంచాయతీల పరిధిలోని రైతులకు యూరియా సరఫరాకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ అన్నారు. ఈ సమీక్షలో జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, ఖమ్మం ఆర్డీవో జి. నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, వ్యవసాయ శాఖ అధికారులు, ప్యాక్స్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పట్టణ నాయకులు అల్లె సాయి కిరణ్ పై బిఆర్ఎస్ నాయకులు దాడిని ఖండించిన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
స్థానిక 48వ డివిజన్ గణేష్ నగర్ పరిసరాల్లో శుక్ర వారం విలేకరుల సమావేశం నిర్వహి ంచడం జరిగింది ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువాళ్ళ దుర్గ ప్రసాద్ ఖమ్మం



కార్పొరేషన్ మేయర్ పూనకొల్లు నీరజ , డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ,మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మి నారాయణ, మార్కెట్ చైర్మన్ హనుమంతరావు, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం త్రీ టౌన్ ఇంచార్జ్ ఏ బ్లాక్ అధ్యక్షులు బాలగంగాధరతిలక్ మాట్లాడుతూ భారీ వర్షంతో ఇళ్లలోకి నీరు వచ్చి చేరింది. స్థానికుల సమాచారంతో సమస్యను స్థానిక కాంగ్రెస్ నాయకుడు అల్లె సాయికిరణ్ మేయర్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మేయర్ యంత్రాన్ని పంపించడంతో నీరు వెళ్లి పోయేలా దగ్గర ఉండి కాల్వ శుభ్రం చేయిస్తు న్నారు. అక్కడికి వచ్చిన స్థానిక కార్పొరేటర్ తోట గోవిందమ్మ భర్త రామారావు, కొడుకు రమేశ్, మరికొందరు సాయికిరణ్ ను దుర్భాషలాడటంతో పాటు దాడి చేశారని వివరించారు.ఈ విలేకరుల సమావేశంలో నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు బురహాన్ పురంలో బొజ్జ గణపయ్యలకు ప్రత్యేక పూజలు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ఖమ్మం బురహాన్ పురంలో శుక్రవారం గణనాథులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.బురహాన్ పురం శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ ప్రాంగణంలో, దానికి సమీపాన మరో వీధిలో ప్రతిష్ఠించిన గణేష్ మండపాలను ఎంపీ రవిచంద్ర సందర్శించి తన గోత్ర నామాలతో ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్రను పూజారులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు శీలంశెట్టి వీరభద్రం,కార్పొరేటర్ శీలంశెట్టి రమ తదితరులు శాలువాలతో సత్కరించారు.మున్నూరుకాపు రాష్ట్ర కార్యదర్శి బాపట్ల మురళి,నాడెం శాంతి కుమార్,ఆలేటి వెంకటప్పయ్య తదితరులు ఎంపీ రవిచంద్రతో కలిసి బొజ్జ గణపయ్యలను దర్శించుకున్నారు



# జ్వరాలు ప్రబలకుండా పారిశుద్ధ్య పనులు చేపట్టండి

## - వినతి పత్రం అందించిన టిఆర్ఎస్ నాయకులు

**పెనుపల్లి సూర్య మేజర్ న్యూస్.....**



గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు పెనుబల్లి గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులకు గురయ్యారని పెనుబల్లి గ్రామ బిఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. పెనుబల్లి మండల బిఆర్ఎస్ నాయకులు కోటగిరి సుధాకర్ బాబు సూచనతో మండల అభివృద్ధి కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. పెనుబల్లి గ్రామంలో భారీ వర్షాలకు రోడ్లు జలమయమయ్యాయని సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో అనేక ప్రదేశాల్లో నీరు నిల్వ చేరుతుందని తద్వారా దోమలు ప్రబలి విష జ్వరాలు ప్రబలుతున్నాయని ఎంఈఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి లకు వినతి పత్రం అందజేశారు. వెంటనే గ్రామంలో బ్లీచింగ్, ఫాగింగ్, పారిశుద్ధ్య పనులు చేపట్టాలని వినతిపత్రంలో పేర్కొంటూ సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మాజీ సర్పంచ్ తావు నాయక్, మాజీ ఉపసర్పంచ్ పానెం నాగేశ్వరావు, బొర్రా వెంకటేశ్వర్లు, బండి వెంకటేశ్వర్లు, మల్లెల సతీష్, బజ్జూరి గోపి, పొట్లపల్లి నాగ ప్రసాద్, మద్దెల బాలకృష్ణ, మద్దెల పవన్, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# నిమజ్జన ఘాట్‌ను పరిశీలించిన డాక్టర్ మట్టా.....

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలో బెతుపల్లి చెరువు వద్ద రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద విజయ కుమార్ గణేష్ నవరాత్రులు అనంతరం గణేష్ నిమజ్జన కార్యక్రమం కోసం ముందుగానే ప్రజలు సంరక్షణ నార్థం,బ్తెపల్లి ఘాట్ వద్ద ప్రస్తుత పరిస్థితులు స్వయంగా పరిశీలించి ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో సత్తుపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# మృతురాలు చిత్రపటానికి నివాళులర్పించిన నాయకులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**



సింగరేణి(కారేపల్లి ఆగష్టు 29)సింగరేణి మండలం మున్నూరు కాపు సంఘం నాయకులు వాకాటి సురేష్ మాతృమూర్తి సుజాత సంస్మరణ కార్యక్రమంలో శుక్రవారం జరిగింది. వైఎస్ఎన్ గార్డెన్‌లో నిర్వహించిన సంస్మరణ కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు, మున్నూరుకాపు సంఘం నాయకులు హాజరై సుజాత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు ఆర్పించారు. వాకాటి సురేష్‌ను కలిసి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, నాయకులు అడపా పుల్లారావు, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే.నరేంద్ర, వజ్జా రామారావు, కరకపల్లి రాయమల్లు, ముండ్ల ఏకాంబరం, సీపీఐ(ఎంఎల్) నాయకులు వై.ప్రకాష్, జానకీ, సీపీఐ నాయకులు ఉంగరాల సుధాకర్, మున్నూరుకాపు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు గమిడి నరసింహారావు, ముత్యాలసురేష్, నాయకులు తేళ్ల శ్రీనివాసరావు, పగడాల నాగేశ్వరరావు, కేతిమళ్ల శ్రీను, పోట్లకాయల రమేష్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమకేసులు కాదు అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- నాడు BRS హయాంలో అభివృద్ధి ప్రథమస్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను నేటి ప్రభుత్వ హయాంలో 64వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ
- పోరాడి తెలంగాణ సాధించుకున్న బిఆర్ఎస్ కార్యకర్తలు కేసులకు భయపడరు
- బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
బిఆర్ఎస్ కార్యకర్తలపై అక్రమకేసులు పెట్టడం కాదు అభివృద్ధికి ఆమడ దూరంలోకి పడిపోయి నగర ప్రజలు అవస్థలు పడుతున్నారని ఖమ్మం కార్పొరేషన్ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు పగడాల నాగరాజు, జిల్లా నాయకులు ఆర్జెసి కృష్ణ, మక్బూల్ అన్నారు. బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం తెలంగాణ భవనంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ.... గత మూడు రోజులుగా వర్షాలు కురుస్తుండడంతో 48 వ డివిజన్ లోకి నీళ్ళు వస్తె జేసీబీ లతో కార్పొరేటర్ పనులు చేపిస్తే కాంగ్రెస్ నాయకులు వాళ్ళు చేసినట్లు ఫోటోలు దిగుతున్నారని విమర్శించారు. అంతేకాకుండా మేయర్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు సమావేశం ఏర్పాటుచేసి మా కార్పొరేటర్ మీద అబద్ధపు ప్రచారాలు చేయడం సిగ్గుచేటన్నారు. గత సంవత్సరం వచ్చిన వరదల్లో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వరద బాధితులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేసి సహాయ సహకారాలు అందించారని గుర్తుచేశారు. అభివృద్ధికిఒకటి కాదు 10 జేసీబీ లు పంపించి పని చేయండన్నారు. మీరు భయపడితే భయప డటానికి మేము మామూలు కార్యకర్తలం కాదు బీఆర్ఎస్ కార్యకర్తలం నిత్యం పోరాటాలు చేసే పార్టీ కార్యకర్తలం అన్నారు. నగర జనాభా డెంగ్యూతో ఆసుపత్రి పాలు అవుతుంటే అర్థమవుతుంది కాంగ్రెస్ చేసే అభివృద్ధి ఎలా ఉందో అని ఎద్దేవ చేశారు. బీఆర్ఎస్ పార్టీ సమయంలో ప్రథమ స్థానంలో ఉన్న ఖమ్మం కార్పొరేషన్ ను 64 వ స్థానంలో పడేసింది కాంగ్రెస్ పార్టీ అని దుయ్యబట్టారు. మాజీ మంత్రి హరీష్ రావు కాలుపైన దాడి జరిగితే ఇంతవరకు కేసు నమోదు చేయలేని స్థితిలో పోలీసు వ్యవస్థ ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇళ్లు 50 వేలు, లక్షకు అమ్ముకుంటున్నారని, ఇందిరమ్మ ఇళ్ల పేరుతో దొంగ పట్టాలు తయారు చేస్తున్నారని ఆరోపించారు. ఈ సందర్భంగా తోట రామారావు మాట్లాడుతూ... అభివృద్ధి చేస్తుంటే అక్రమ కేసులు పెట్టడం సరికాదు. బహిరంగ చర్చకు సిద్ధమా అని సవాల్ విసిరారు. వర్షపు





నీళ్లతో మహిళలు ఇబ్బంది పడుతున్నారని జేసీబీతో పని చేపిస్తుంటే కొంతమంది, వాళ్ళెవరో కూడా నాకు తెలియదు అల్లే సాయికిరణ్ అనే వ్యక్తి వచ్చి మాతో వాగ్వాదానికి దిగారన్నారు. వారిద్దరిని ఆపేందుకు నేను వెళ్తే నన్ను పట్టుకొని తోట రామారావు ఖబడ్దార్ అని, అదేవిదంగా నన్ను రౌడీ షీటర్ అంటున్నారు, దానికి ముందున్న గతం గురించి తెలుసుకోండన్నారు. భగత్ సింగ్ వారసులు అంటున్నారు, మీరు కాదయ్య మేము, మా కుటుంబం భగత్ సింగ్ వారసులం అని అన్నారు. మీరు మమ్మల్ని ఏదైనా చేస్తా అంటే ఆ లోపే పని ముగిస్తాం అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే సమయంలో, ముగ్గు పోసే సమయంలో కానీ స్థానిక కార్పొరేటర్ గా ప్రోటోకాల్ ప్రకారం ఎందుకు పిలవలేదని నిలదీశారు. అభివృద్ధి చేస్తున్న మా పైన అక్రమ కేసులు పెట్టడం కాదు, మమ్మల్ని ఇబ్బంది కి గురి చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమా వేశంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్లు పసుమర్తి రామ్మో హన్, మాటేటి నాగేశ్వరరావు, తోట వీరభద్రం, రుద్రగాని ఉపేందర్, పొన్నం వెంకటేశ్వర్లు, ఎర్ర అప్పారావు, పాలడుగు పాపారావు, వంగల వెంకట్, చేతి కృష్ణ, మాటేటి కిరణ్ పాల్గొన్నారు.

# వైరా సోసైటి కి యూరియా సరఫరా లేక 15 రోజులు

-తక్షణమే యూరియా అందించాలి రైతులు ఆందోళన
-తెలంగాణ రైతు సంఘం

**సూర్య మేజర్ న్యూస్ వైరా:-**
వైరా విశాల పరపతి సంఘం కు యూరియా సరఫరా లేక 15 రోజులు అవుతుంది అని వెంటనే రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. యూరియా రైతులకు వెంటనే సరఫరా చేయాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శు క్రవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. వైరా మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్, సొసైటీ సిఈఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 18000 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అయిందని , పది వేల ఎకరాల్లో పత్తి పంట ఉందని పత్తి కాపు దశలో ఉండటం మరియు వరి పొలాలకు కలుపు మందులు వినియోగం వల్ల ఎర్రబారింది అని ఈ సమయం లో యూరియా వినియోగం ఎక్కువ ఉంటుందని రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని అన్నారు .ఈ కార్యక్ర మంలో తెలంగాణ రైతు సం ఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, పైడిపల్లి సాంబశివ రావు, బెజవాడ వీరభద్రం సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు, కొండూరు సత్యనారాయణ,కామినేని రవి, అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, పల్లె బోయిన కృష్ణ, తోట నాగేశ్వరరావు, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు





# పేదరికంతో చదువును వదులుకోవద్దు...

## త్రిపుల్ ఐటీ విద్యార్థి హర్షితకు ఆర్థిక సాయం.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
చదువుతోనే సమాజంలో గౌరవం ఉంటుందని , పేదరికం కారణంగా చదువును వదులుకోవద్దు అని సత్తుపల్లి మాల మహానాడు బాధ్యులు అన్నారు .త్రిపుల్ ఐటీ సీటు సాధించిన వేంసూరు మండలం దుద్దేపూడి కి చెందిన పూరేటి వెంకటేశ్వరరావు, లక్ష్మీ దంపతుల కుమార్తె హర్షితకు రూ. 20వేలు ఆర్థిక సహాయాన్ని సత్తుపల్లి మాల మహానాడు బాధ్యులు అందించారు. చదువులో ప్రతిభ చూపుతూ ఎక్కువ మార్కులు సాధించాలని కోరారు. చదువు వల్ల మంచి స్థాయిలో ఉద్యోగం సంపాదించి పేద ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. మంచి ఉద్యోగం సంపాదించి, మంచి స్థాయికి వచ్చినప్పుడు తోట వారికి అండగా నిలవాలన్నారు.ఈ కార్యక్రమంలో న్యూస్టార్ ఆసుపత్రి వైద్యులు డా.సురేష్ రామాల, లైబ్రేరియన్ నక్కా మల్లిఖార్జునరావు, ప్రెస్ క్లబ్ వైస్ ఛైర్మన్ యనమాల విజయ్, బాధ్యులు పిల్లి మల్లిఖార్జునరావు, పిల్లి సురేష్ కుమార్, కోపల్లి రత్తయ్య, పిల్లి వెంకటేశ్వరరావు, నక్కా మోహనరావు, కటుకూరి కృష్ణ, బల్లెం చిరంజీవి, సాలి పవన్, పప్పుల లక్ష్మీనారాయణ, మైఖేల్, గుంట్రు అరుణ్ కుమార్ తదితరులు ఉన్నారు.


# విఎం బంజర్ గ్రామ పరిస్థితులు ఎమ్మెల్యే దృష్టికి

-లోతట్టు ప్రాంతాలు జలమయం
- గడప గడపకి ప్రభుత్వ సంక్షేమ పథకాలు



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
గత నాలుగు రోజునుండి కురిసిన భారీ వర్షాలకు విఎం బంజర్ గ్రామంలోని పరిస్థితులను శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయి దయానంద లకు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వివరించారు. ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్ట దయానంద్ విజయకుమార్ ఆదేశాలతో భారీ వర్షాల నేపథ్యంలో వియం బంజర గ్రామంలోని ప్రజల స్థితిగతులను, పరిస్థితులను పరిశీలించారు. కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం కావడన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. వర్షాలకు ఎటువంటి ప్రాణనష్టం, ఆస్తి నష్టం జరకలేదని నివేదికను ఎమ్మెల్యేకి తెలియజేశారు. గడప గడపకు ఇందిరమ్మ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ఫ్రీ బస్సు,ఆత్మీయ భరోసా, రుణమాఫీ,ఉచిత విద్యుత్తు,రేషన్ కార్డులు,500 గ్యాస్, రైతు భరోసా,రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం,ఆరోగ్య శ్రీ పెంపు తో పాటు ఇతర పథకాలను అందిస్తున్నామని రాబోవు కాలంలో కూడా మరిన్ని ప్రజలు నచ్చే మెచ్చే పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొస్తుందని ప్రజలకు వివరించారు. ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు బిల్లులు వస్తున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు బిల్లులు, ఇతర సంక్షేమ పథకాల గురించి డబ్బులు అడిగితే తమ దృష్టికి తీసుకు రావాలని వి యం బంజరు గ్రామ కాంగ్రెస్ నాయకులు ప్రజలకు వెల్లడించారు. ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు నేరుగా అందుతాయని మధ్యలో దళారీ వ్యవస్థకు అవకాశమే లేదని మన స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాగమయి దయానంద్ పదే ప్రజలకు తెలిపిన విషయాన్ని కాంగ్రెస్ నాయకులు గడప గడపకు తిరిగి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు గోగినేని రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతోట్టి కాంతయ్య, వంగా నిరంజన్ గౌడ్, భూక్య పుల్లయ్య, తాళ్లూరు రవి, పొట్రూ వెంకటేశ్వర రావు, ఆచంటి శ్రీనివాసరావు, భూక్య ప్రసాద్, ముత్తూరు సత్యం, వంగ వెంకటేశ్వరరావు, చదరాశిపల్లి అంకమ్మరావు, గంధం దుర్గయ్య, తురపాటి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ మండపాలకు 15 కుర్చీలు.. 75 కేజీల బియ్యం అందించిన తొండపు సాయికుమార్...





**సూర్య మేజర్ న్యూస్ వైరా :-**
గణేష్ నవరాత్రులు సందర్భంగా ఈరోజు పల్లిపాడు. లాలాపురం గ్రామాల నందు గణేష్ మండపాల కు బిజెపి పార్టీ జిల్లా నాయకులు తొండపు సాయికుమార్ 15 కుర్చీలు 75 కేజీల బియ్యం అందజేశారు అదేవిధంగా చింత నిప్పు రామారావు జిల్లా నాయకులు ప్రధాన కార్యదర్శి పల్లపాటి వెంక టేష్ యాదవ్ అనిల్ కుమార్ ఎస్కే మస్తాన్. బిజెపి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు . సాయికుమార్ మాట్లాడుతూ గణేష్ నవ రాత్రులలో తమ వంతుగా సహాయం చేయడం నాకు ఎంతో ఆనం దంగా ఉంది అని పేర్కొన్నారు ఆధ్వర్యంలో . గణేష్ ఉత్సవ కమిటీ వారు సాయికుమార్ ను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పల్లిపాడు లాలాపురం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన.....

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
-7 లక్షల నూతన రేషన్ కార్డులు జారీ
-కూసుమంచి మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, జిపి భవనం ప్రారంభం, పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూ లను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**సూర్య ఆర్సి/ కూసుమంచి మేజర్ న్యూస్**

పేదల సంక్షేమం ధ్యేయంగా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.మంత్రివర్యులు, శుక్రవారం కూసుమంచి మండలంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గ్రామ పంచాయతీ భవనం ప్రారంభించి, పిఎస్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు షూస్, రెండు జతల సాక్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ గతంలో ఉన్న బీటీ రోడ్డు గత సంవత్సరం వచ్చిన వరదలో కొట్టుకొని పోయిందని, కోటి 22 లక్షలతో పాలేరు పిడబ్ల్యుడి రోడ్డు నుంచి హత్య తండా వరకు బీటీ రోడ్డు మరమ్మతుల, పునరుద్ధరణకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. హత్యతండా గ్రామానికి లింక్ కెనాల్ తో కలుపుకొని సుమారు 249 కోట్లు మంజూరు చేసుకున్నామని అన్నారు. గతంలో వరదలకు దెబ్బతిన్న కాలువలు, రోడ్ల మరమ్మత్తు పనులు, అంతర్గత సీసీ రోడ్డు, పశు వైద్యశాల, త్రాగునీటి సరఫరా పనులు, లింక్ కెనాల్ నిర్మాణం వంటి అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. టెండర్ ప్రక్రియ త్వరగా ముగించి అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు చర్యలు చేపడతామని అన్నారు.మల్లాయిగూడెం నుంచి భగత్ వీడు వరకు 3 కోట్ల 30 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, 45 లక్షలతో అంతర్గత సిసి రోడ్లు నిర్మించామని, త్రాగునీటి సమస్యలు పరిష్కరించామని, ప్రజాప్రభుత్వం వచ్చిన తర్వాత 3 కోట్ల 76 లక్షలు ఖర్చు చేసి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు.లింగారంతండాలో 20 లక్షల రూపాయలతో చేపట్టిన గ్రామ పంచాయతీ భవనం నేడు ప్రారంభించామని అన్నారు. ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి లింగారం తండా వరకు కోటి 28 లక్షలతో రోడ్డు మంజూరు చేసామని, ఈ పనులు వర్షాకాలం ముగిసే నాటికి టెండర్ పూర్తి చేసి పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ గ్రామానికి 46 లక్షల అంతర్గత సిసి రోడ్లు అందించామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు ముగిసిన తర్వాత లింగారాం తండా, గన్యా తండా వేరు వేరు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ, అంగన్వాడీ భవనం త్వరలో మంజూరు చేస్తామని అన్నారు.జీళ్ల చెరువు గ్రామంలో 2 కోట్ల 25 లక్షలతో నిర్మించనున్న ఆర్ అండ్ బి రోడ్డు నుండి శ్రీ వెంకటేశ్వర స్వామి టెంపుల్ వరకు ఉన్న ఘాట్ రోడ్డు, 20 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని తెలిపారు. జీళ్ళ చెరువు గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి కోసం డబుల్ లైన్ రోడ్డు, సైడ్ డ్రైయిన్లతో అద్భుతంగా తీర్చిదిద్దే దిశగా డిజైన్ చేశామని, ఈ రోడ్డు త్వరగా పూర్తి చేసి ఆలయానికి వచ్చే భక్తులకు ఉపయోగంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడిన తర్వాత ప్రజల దీవెనలతో పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 7 లక్షల రేషన్ కార్డులు జారీ, రైతులకు 21 వేల కోట్ల రుణమాఫీ నిధుల జమ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు అందించామని, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ అందిస్తున్నామని అన్నారు.పేదల సొంతింటి నిర్మాణాన్ని గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే ప్రజా ప్రభుత్వం మొదటి సంవత్సరంలోనే 4.5 లక్షలు ఇండ్లు మంజూరు చేశామని, ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో 3500 పేదలకు ఇందిరమ్మ ఇండ్లు వచ్చాయని, 4 విడతల్లో లబ్దిదారులకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి 5 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తు న్నామని, ప్రతి సోమవారం ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు విడుదల చేస్తున్నామని తెలిపారు. రాబోయే రోజులలో అర్హులైన





పేదలందరికీ తప్పనిసరిగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని అన్నారు.సంక్షేమ హాస్టల్స్ లో చదివే పిల్లలకు 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మొటిక్ చార్జెస్ పెంచడం జరిగిందని అన్నారు.

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో మంచి వర్షాలు కురిసాయని, వర్షాకాలం చివరి దశకు చేరుకుంటున్న నేపథ్యంలో సెప్టెంబర్ నెల నుంచి మళ్ళీ అభివృద్ధి పనులలో వేగం పెంచాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో చేపట్టిన రోడ్డు అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు.20 లక్షల రూపాయలతో నూతన పంచాయతీ కార్యాలయం నిర్మించుకున్న లింగారంతండా గ్రామస్తులకు కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపారు. రాబోయే రోజులలో కొత్తగా వచ్చే కార్యవర్గం గ్రామ పంచాయతీ కార్యాలయం నుంచి లింగారం తండ గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకుని వెళ్లాలని కలెక్టర్ ఆకాంక్షించారు. మంత్రి చొరవతో ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు వేగంగా పడుతున్నాయని , లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలని కలెక్టర్ కోరారు.అనంతరం కూసుమంచి మండలం జీళ్లచెరువు ఎం.పి.పి.ఎస్. పాఠశాలలో 1వ తరగతి నుండి 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు పి.ఎస్.ఆర్. ట్రస్ట్ ఆధ్వర్యంలో షూస్, రెండు జతల సాక్స్ లను మంత్రి పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, డిప్యూటీ సిఈఓ నాగపద్మజ, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, కూసుమంచి మండల తహసీల్దార్ రవికుమార్, అధికారులు, పాల్గొన్నారు.



# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
-20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంతంలో 10 కోట్ల 40 లక్షలతో పలు అభివృద్ధి పనులు చేపట్టాం
-పేదలకు ఇండ్ల స్థలాల పంపిణీకి చర్యలు, -ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరిలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లిలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి





**సూర్య ఆర్సి/ కూసుమంచి మేజర్ న్యూస్**

ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ పేదలకు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు మంత్రివర్యులు, శుక్రవారం ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి వెంకటగిరి ప్రాంతంలో 33/11 కె.వి. సబ్ స్టేషన్, చింతపల్లి గ్రామంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి ప్రాంతంలో లో 2 కోట్ల 55 లక్షల రూపాయలతో చేపట్టిన మిని స్టేడియం నిర్మాణ పనులు జరుగు తున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకుని వస్తామని అన్నారు. నేడు 2 కోట్ల 50 లక్షల రూపాయలతో 33/11 కెవి సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసు కున్నామని అన్నారు. వెంకటగిరి ప్రాంతంలో 2 కోట్ల 15 లక్షలతో అంతర్గత సిమెంట్ రోడ్లు నిర్మిస్తున్నామని అన్నారు. ఖమ్మం కోదాడ ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఇందిరమ్మ కాలనీ ఫేజ్ 2 వరకు కోటి 71 లక్షలతో బీటీ రొడ్డు, వెంకటగిరి ఆర్ అండ్ బీ రోడ్డు నుంచి ఖమ్మం వరకు కోటి 32 లక్షలతో మరో రోడ్డు మంజూరు చేశామని, వీటికి త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. గత 20 నెలల కాలంలో వెంకటగిరి ప్రాంత అభివృద్ధికి 10 కోట్ల 40 లక్షల రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఖమ్మం రూరల్ మండలం చింతపల్లి గ్రామంలో ఒక కోటి 10 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి ఖమ్మం - వరంగల్ హై వే రోడ్డు నిర్మాణానికి, ఒక కోటి 43 లక్షలతో నిర్మించనున్న చింతపల్లి నుండి తిరుమలాయపాలెం - ఆరేకోడు బీటీ రోడ్డు నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. చింతపల్లి గ్రామంలో 53 లక్షల రూపాయలతో అంతర్గత సిసి రోడ్లు, డ్రైయిన్లు నిర్మించామని మంత్రి తెలిపారు. చింతపల్లి నుంచి కాసరాజు గూడెం రహదారి సుమారు 19 కోట్ల రూపాయలతో మంజూరు చేసి పనులు ప్రారంభించామని అన్నారు. చింతపల్లి నుండి ఆరేకోడు 2 కోట్ల 75 లక్షలతో మంజూరు చేసామని అన్నారు. చింతపల్లి గ్రామానికి దాదాపు 24 కోట్ల 74 లక్షల రూపాయలు అభివృద్ధి కోసం మంజూరు చేశామని అన్నారు.గ్రామంలో బీసీ, ఎస్సీ కమ్యూనిటీ హాల్స్, పెండింగ్ ఉన్న రోడ్లు, పాఠశాల అభివృద్ధి పనులకు నిధులను విడతల వారిగా మంజూరు చేసి పూర్తి చేసే బాధ్యత తనదని మంత్రి తెలిపారు. పేదలకు ఇండ్ల స్థలాలు అందించే అవకాశాన్ని పరిశీలించి అర్హులకు చేరేలా చూడాలని మంత్రి రెవెన్యూ డివిజనల్ అధికారిని



ఆదేశించారు.ప్రజా ప్రభుత్వం ఏర్పడే నాటికి ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలులో వెనక్కి తగ్గడం లేదని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ 200 యూనిట్ల ఉచితవిద్యుత్, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, రైతు భరోసా సహాయం 12 వేలకు పెంపు, సన్న బియ్యం సరఫరా, నూతన రేషన్ కార్డుల జారీ, పాత రేషన్ కార్డులలో కొత్త పేర్లు నమోదు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు.సన్న వడ్లు పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు క్వింటాకు 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతిల్లు అందించే పథకం నిర్లక్ష్యం చేసిందని, ప్రజా ప్రభుత్వం 22 వేల 500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసామని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో మూడు విడతల్లో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని అన్నారు.అనంతరం 56 మందికి కళ్యాణలక్ష్మి షాది ముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు.ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఖమ్మం రూరల్ మండలం తహసీల్దార్ రాం ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**-పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు**

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-**

ప్రజా సంక్షేమం,అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు. బూర్గంపాడు మండలం సారపాక గ్రామంలో గల రాజీవ్ నగర్ కాలనీ, గాంధీనగర్,భాస్కర్ నగర్, ఓడియా క్యాంపు, బొగ్గుసూరగుట్ట ప్రాంతాలలో రూ. 85 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్లను ఎమ్మెల్యే పాయం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న పథ కాలను గ్రామస్తులకు తెలియపరచాలన్నారు.అధికారులు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. అర్హులైన ప్రతి పేదవాడికి ఇందరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు .సారపాకలో సుమారు రూ 6 కోట్ల నిధులతో సిసి రోడ్లు నిర్మిం చామని తెలిపారు. మరో రూ 3 కోట్లతో సిసి రోడ్లు నిర్మాణం చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎం పీడీవో జమలా రెడ్డి, పిఆర్ డిఈ



వెంకటేశ్వర్లు పిఆర్ ఏఈ చారి, మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి, బి- బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమ ణి,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుగ్గెంపూడి కృష్ణా రెడ్డి, జిల్లా సెల్ లీగల్ అడ్వైజర్ భజన సతీష్,పార్టీ నాయకులు కైపు శ్రీనివాస రెడ్డి, ఇంగువ రమేష్, చల్లా వెంకట నారాయణ, బూర్గంపాడు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మందా నాగరాజు, పాషా, యువజన నాయకులు, కార్యకర్తలు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రజలు ఓటరు జాబితాలో పేర్ల తప్పులను సరిచూసుకోండి

**- ముసాయిదా జాబితాను పరిశీలించిన లకావత్ గిరిబాబు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



స్థానిక సంస్థల ఎన్నికలు అతి త్వరలో జరుగుతాయన్న సమాచారంతో మండల రెవిన్యూ అధికారులు మండల పరిధిలోని గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఓటరు ముసాయిదా జాబితాలను ఆయా పంచాయతీల ప్రజలు క్షుణ్ణ ంగా పరిశీలించాలని భారత రాష్ట్ర సమితి (బిఆర్ఎస్) పార్టీ వైరా నియో జకవర్గ నాయకులు లకావత్ గిరిబాబు తెలిపారు.త్వరలో జరగనున్న ఎంపీటీసీ,సర్పంచ్ ఎన్నికల సందర్భంగా సవరించిన ముసాయిదా ఓటర్ జాబితాను మాచిన పేట గ్రామంలో ఓటర్లతొ కలసి గిరిబాబు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో ఓటర్ జాబితాలో తమ పేర్లు,కుటుంబ సభ్యుల పేర్లలో ఉన్న తప్పులను సరి చేసుకోవాలని,పోలింగ్ కేంద్రం మార్పులను గుర్తించాలని ప్రజలను కోరారు. ముసాయిదా జాబితాలో మార్పులను గుర్తించి,అభ్యంతరాలను రాతపూర్వకంగా పంచాయతీ కార్యదర్శులకు ఇవ్వాలని తెలిపారు. తుది జాబితాలో అవకతవకలు, పొరపాట్లు తలెత్తకుండా చూడాలని మండల అధికారులను బిఆర్ఎస్ నేత లకావత్ గిరిబాబు కోరారు.

# ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు

**-మండల స్థాయి క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రధానం**

**-బహుమతులు అందించిన వ్యాపారవేత్త మంగముడి నాగేశ్వరరావు**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



జాతీయ హాకీ క్రీడాకారుడు ద్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ద్యాన్ చంద్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతుల ప్రధానం చేసారు. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్ర˘మానికి ముఖ్య అతిథిగా పాఠశాల పూర్వ విద్యార్థి, ప్రముఖ వ్యాపారవేత్త మంగమూడి నాగేశ్వరావు విజేతలకు బహుమతులను అందించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత హాకీ క్రీడాకారుడు మేజర్ ధ్యాన్ చంద్ హాకీ క్రీడకే వన్నెతెచ్చారని,హాకీ క్రీడలో అత్యంత ప్రతిభను కనపరిచి భారతదేశానికి కీర్తి ప్రతిష్టలను ప్రపంచ దశ దిశలా వ్యాప్తి చెందేలా చేసారని కొనియా



డారు.అంస్టర్ డాం,అమెరికా,జర్మనీ దేశాల్లో 1928,32,36 సంవత్సరాల్లో జరిగిన ఒలంపిక్ క్రీడల్లో హాకీ క్రీడలో భారతదేశానికి వరుసగా బంగారు పతకాలు సాధించారని పేర్కొన్నారు.హాకీ మాంత్రి కుడిగా పేరు గడించిన ధ్యాన్ చంద్ భారత దేశానికి విశేష సేవలందించారని నాగేశ్వరావు కొనియాడారు. విద్యా ర్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని కోరారు. మండల స్థాయి పాఠశాలల ఆటల పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, పాపకొల్లు ప్రధానోపాధ్యాయులు ఎస్ కే మీరా సాహెబ్,పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు రామిశెట్టి శ్రీనివాసరావు, గురుమూర్తి, శాంతకుమారి, ఉమా, వివిధ పాఠశాలల పిఈటి లు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి ఉత్సవాలు

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక సత్తుపల్లి సింగరేణి పి.వి.ఎన్ కాలనీ నందు గత 3 సంవత్సరాలుగా సింగరేణి గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్య ంలో ప్రతి సంవత్సరం ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతుంది. దినిలో భాగంగా ఈ సంవత్సరం జరిగిన వినాయక చవితి పండుగ కార్యక్రమంలో విగ్రహ దాత తాటిపాముల మోహన్ , సంధ్య రాణి దంపతులు మరియు గణేష్ లడ్డు దాత కాటరి సంపత్ కుమార్ , నిరంజని దంపతుల ను గణేష్ కమిటీ సభ్యులు సత్కరించి అభినందించారు.కాలనీ కుటుంబ సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో 9 రోజుల లో ప్రతిరోజు జరిగే పూజా కార్యక్ర˘మంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు మహిళ సోదర సోదరీమణులు , ఆడపడుచులు కుంకుమపూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం మహా అన్న దానం వేడుకల్లో సింగరేణి కాలనీ కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించగలరని కమిటీ సభ్యులు కోరారు.

# ముసాయిదా ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**

**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)-**

రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృశ్య ముసాయిదా ఓటరు జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి కలెక్టర్ ఓటరు జాబితా తయారీ, ప్రచురణ, పోలింగ్ స్టేషన్ల వద్ద జాబితా ప్రచురణ తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా



కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామ పంచాయతీల్లో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరిగిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 471 పంచాయతీలలో మొత్తం 6,69,024 ఓటర్లు ఉండగా అందులో పురుషులు 3,25,033, మహిళలు 3,43,967 మంది కాగా 24 మంది ఇతరులు ఉన్నారని తెలిపారు. 4168 వార్డులకు గాను 4242 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈనెల 30వ తేదీ వరకు మండల స్థాయిలో రాజకీయ పార్టీ ప్రతినిధుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆగస్టు 30 సాయంత్రం లోపు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా మండల కార్యాలయాల్లో తెలియజేయాలని ఆయన తెలిపారు. అభ్యంతరాల సవరణ అనంతరం సెప్టెంబర్ రెండున తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇది ఓటర్ల జాబితా వార్డుల ప్రకారం ప్రదర్శించబడతాయని ఆయన తెలిపారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి, ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ లక్ష్మణ్, బాల ప్రసాద్, భారతీయ రాష్ట్ర సమితి రేగా కాంతారావు, సిపిఐ ఎస్ శ్రీనివాస్, సిపిఎం ఏ సత్యనారాయణ, భారతీయ జనతా పార్టీ నరేందర్, నోములబాలు, ఆమ్ ఆద్మీ పార్టీ ఏ రాంబాబు, పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి వేద గోకులంలో గ్రాస్ అందజేత

**వైరా సూర్య ఆర్ సిః**



వైరా లో శ్రీ సత్యసాయి సేవా సంస్థ లఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సత్య సాయి వేద గోకులంలో రెండు నెలలు కు సరిపడే గడ్డిని ఫూట్ సర్వీస్ కోఆర్డినేటర్ లయన్ కన్యధారి వానుమాయమ్మ దంపతులు గురువారం ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సమక్షంలో అందించారు ఈ సందర్భంగా శ్రీ సత్యసాయి వేద గోకులం ఆచార్యులు అభినందించారు దాతలు ద్వారా గోశాలకు సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు లయన్స్ కంటి హాస్పిటల్ నిర్వాహకులు ఉండు ఉంద్రు శ్యాంబాబు రీజియన్ సెక్రెటరీ పెనుగొండ ఉపేందర్ రావ్ లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు క్లబ్ సభ్యులు చింతలపూడి వెంకటేశ్వరరావు చింతోజు సీత తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ వహించాలి

### ఐటిడిఏ పిఓ బి.రాహుల్



**బూర్గంపాడు సూర్య (మేజర్ న్యూస్) –** వాతావరణం మార్పు వలన గ్రామాలలో వైరల్ ఫీవర్ విజృంభిస్తున్నందున హెచ్ఎం, ఉపాధ్యాయులు, వార్డెన్ సమన్వయంతో ఉండి ఆశ్రమ పాఠశాలలో చదివే పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మెనూ ప్రకారం పౌష్టికారమైన ఆహా రాన్ని అందించాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.శుక్రవారం బూర్గంపాడు మండలం ఉప్పుసాక గ్రామంలోని గిరిజన సంక్షేమశాఖ బాలుర ఆశ్రమ పాఠశాలను, ఒడ్డుగూడెంలోని జిపిఎస్ పాఠశాలను ఆకస్మికంగా తని ఖీ చేశారు. ముందుగా ఉప్పుసాక ఆశ్రమ పాఠ శాలను సందర్శించి డార్మెటరీ, డైనింగ్ హాల్, వంటగది, సిక్ రూమ్ పరిశీలించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ గిరిజన విద్యార్థినీ వి ద్యార్థుల విద్యాభివృద్ధి కోసం పనిచేస్తున్న హెచ్ ఎం, ఉపాధ్యాయులు, సిబ్బంది ఎటువంటి విభేదాలు పెట్టుకోకుండా అందరూ కలిసికట్టుగా ఉండి విద్యార్థిని విద్యార్థుల ఆరోగ్యంతో పాటు వారి విద్యాభివృద్ధి కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయన అన్నారు. ప్రతిరోజు మెనూ ప్రకారం ఆహార అందించాలని, స్టోర్ రూమ్ లో నాసిరక మైన ఆహార పదార్థాలు డేట్ అయిపోయినవి ఉంటే వెంటనే తీసివేయాలని, జిసిసి నుంచి సర ఫరా అయ్యే ప్రతి వస్తువు నాణ్యతగా ఉన్నవి తీసుకోవాలన్నారు. అనంతరం సిక్ రూములో వైద్య సేవలు తీసుకుంటున్న వి ద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకొని, పిల్లలు అనారోగ్య బారిన పడినప్పుడు మెడికల్ క్యాంపులు నిర్వహించారా లేదా అని హెచ్ ఎంని అడిగి తెలుసుకుని, పిల్లలకు రెండు మూడు రో జులు మించి జ్వరంగా ఉంటే వెంటనే దగ్గరలో ఉన్న పీహెచ్సీకి తీసుకొని పోయి వైద్య పరీక్షలు చేయించి పిల్లల తల్లిదండ్రులకు, డిడి ట్రైబల్ వెల్ఫేర్ ,ఏటిడిఓ దృష్టికి విషయం తెలియజేయాలన్నారు. అనంతరం సిక్ రూమ్ లోని మందులను పరిశీలించి ఓ ఆర్ ఎస్ పాకెట్లు ఎక్స్పైరీ డేట్ ఈనెలాఖరు వరకే ఉంద ని కొత్త స్టాకు తీసుకోలేదా అని ఏఎన్ఎంని అడిగి తెలుసుకుని డేట్ అయిపోయిన మందులు ఉంటే వెంటనే తీయించి వేయాలన్నారు. అనంతరం డిఎంహెచ్వో కు ఫోన్ కాల్ ద్వారా ఆదేశాలు జారీ చేస్తూ ఉప్పుసాక పాఠశాలలో నిర్వహించిన మెడికల్ క్యాంపుల వివ రాలు, పిల్లల ఆరోగ్య స్థితిగతులకు సంబంధించిన డాటా తనకు అందజేయాలని తెలిపారు. సరిపడా మందులు ఈ పాఠశాలకు సరఫరా చేసి మెడికల్ క్యాంపులు మరలా నిర్వహించాలని ఆయన ఆదేశించారు. వంట చేసే సిబ్బం ది పరిశుభ్రతను పాటించి వంటగదిని వంట సా మాగ్రిని ఎప్పుడు శుభ్రంగా ఉండేలా చూడాలని, పాఠశాల ఆరుబయట రాత్రిపూట పిల్లలు ఎవరు రాకుండా చూడాలని పేర్కొన్నారు. వర్షాకాలంలో విషపూరితమైన క్రిమి కీటకాలు పాములు తేళ్లు సంచరించే అవకాశం ఉన్నందు న ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్ఎం ను ఆదేశించారు.అనంతరం ప్రైమరీ పాఠ శాలలోని ఉద్దీపకం వర్క్ బుక్ -2 నిర్వహణ తీరును పరిశీలించారు. ఉద్దీపకం వర్క్ బుక్ సంబంధించిన ప్రతి అంశం విద్యార్థులకు తెలియజేసే విధంగా బోర్డుపై వ్రాయించాలని, చదువులో వెనుకబడ్డ పిల్లలపై ప్రత్యే క దృష్టి సారించాలన్నారు. అనంత రం ఒక్కొక్క విద్యార్థినీ లేపి ఉద్దీపకంనకు సంబంధించిన పదాలను బోర్డుపై వ్రాయించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల మరమ్మత్తుల కొరకు నిధులు విడుదలయ్యాయనీ విద్యార్థులకు ఇ బ్బందులు కలగకుండా వాష్ రూమ్, టాప్స్, టాయిలెట్స్ ఏమైనా మరమ్మతులు ఉంటే వెంటనే చేయించాలని హెచ్ఎంకు సూచించారు. అనంతరం వడ్డేగూడెం జిపిఎస్ పాఠశాలను సందర్శించి ఉద్దీపకం వర్క్ బుక్ -2 చిన్నారులకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించి చిన్నారులను ఉద్దీపకములోని అంశాలు ఏ విధంగా చదువుతున్నది చూసి పిల్లలు ఉద్దీపకం లోని అంశాలు పదాలు చదవడానికి చాలా ఇబ్బందు లు పడుతున్నారని ఆయన అన్నారు. ఉపాధ్యా యులు తప్పనిసరిగా ఉద్దీపకంలోని ప్రతి అంశం పదాలు ఉపాధ్యాయులు ముందుగా చదువుకొని ఆ తర్వాత పిల్లలకు అర్థమయ్యే రీతిలో బోధించాలని ఉద్దీపకం వర్క్ బుక్ పిల్లలకు బోధన విషయంలో నిర్లక్ష్య వైఖరి కనబరిస్తే సంబంధిత ఉపాధ్యాయులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతున్నదని హెచ్చరించారు. ఎస్సిఆర్పి ప్రతిరోజు మీ పరిధిలోని పాఠశాలలను తప్ప నిసరిగా పర్యవేక్షణ చేసి ఉద్దీపకం వర్క్ బుక్ నిర్వహణ పిల్లలకు ఏ విధంగా బోధిస్తున్నది పరిశీలించి దానికి సంబంధించిన ఫీడ్బ్యాక్ తనకు పంపించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పుసాక పాఠశాల హెచ్ఎం భీమ,వార్డె న్ శశికళ, ఎస్సి ఆర్ పి మాధవి, వడ్డుగూడెం జిపిఎస్ పాఠశాల ఉపాధ్యాయులు బాలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత కాలను అందుకున్నా న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** 13వ నేషనల్ స్పోర్ట్స్ డే, మేజర్ ధ్యాన్ చంద్ గాయంతి సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడలు పరమానంద రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ క్రీడల్లో భాగంగా స్థానిక న్యూ ఇందిరా ప్రియదర్శిని విద్యార్థులు హాకీ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను కనపరచి తృతీయ స్థానాన్ని చేజిక్కించుకున్నారు. విజేతలు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ చేతులమీదుగా పతకాలను తీసుకున్నారు. గెలుపొందిన విద్యార్థులను కేఎల్ఆర్ విద్యా సంస్థల అధినేత్రి కె. నాగమణి, పాఠశాల ప్రిన్సిపల్ బి. సుమతి, అధ్యాపక బృందం అభినందించారు.

## ఘనంగా మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు

### జిల్లాలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తా

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్





**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)** జాతీయ క్రీడ దినోత్సవ సందర్భంగా జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి పరంధామ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ప్రకాశం స్టేడియంలో హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్ చంద్ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. ముందుగా ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. క్రీడా సంబరాల్లో భాగంగా అనేక క్రీడ విభాగాల్లో గెలుపొందిన క్రీడాకారులకు, ఉద్యోగులకు కలెక్టర్ చేతుల మీదుగా మెడల్స్ అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, హాకీ క్రీడా మాంత్రికుడు ధ్యాన్ చంద్ భారతదేశ తరపున ప్రాతినిధ్యం వహించి వంటి చేత్తో భారత్ ను గెలిపించి దేశానికి అనేక పథకాలు సాధించి, భారత దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.మేటి క్రీడాకారులు ఆయనని స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు. జిల్లా ప్రభుత్వ యంత్రాంగం తరపున క్రీడాభివృద్ధి కోసం కృషి చేస్తామని, భవిష్యత్తులో క్రీడాభివృద్ధికి అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. జిల్లాలోని క్రీడాకారులు స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొని జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. జిల్లాలో చాలా ఉత్సాహంగా, స్పోటి గా క్రీడా అసోసియేషన్స్, పనిచేస్తున్నాయని కొని ఆడారు. ఈ కార్యక్రమంలో వివిధ క్రీడా సంఘాలు, కోచ్ లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఆ సంపూర్తిగా ఉన్న రాజీవ్ గృహకల్ప ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన సిపిఎం



**ఇల్లందు ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్ )–** ఇల్లందు మున్సిపాలిటీ 12వ వార్డు ఆర్ ఆర్ కాలనీ సమీపంలో గత 20 సంవత్సరాల క్రితం నిర్మించిన రాజీవ్ గృహకల్ప నిర్మాణాలు అసంపూర్తిగా నిర్మించడం వలన అవి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయని అర్హులైన నిరుపేదలకు ఈ రాజీవ్ గృహకల్ప ఇండ్ల నిర్మాణాలను ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్ డిమాండ్ చేశారు.రాజీవ్ గృహకల్ప అసంపూర్తి నిర్మాణాలను సిపిఎం మండల బృందం శుక్రవారం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ గృహాలను నేర్పించి నిర్మించే క్రమంలో లబ్ధిదారుల వద్ద నుండి ఒక్కొక్కరి వద్ద 7 నుండి 8 వేల వరకు డబ్బులు వసూలు చేసి నిర్మాణం ప్రారంభించారని మొత్తం 72 కు పైగా నిర్మాణం చేపట్టి పూర్తి చేయకుండా అసంపూర్తిగా వదిలివేశారని ఆనాటి నుండి నేటి వరకు లబ్ధిదారులకు ఇవ్వకుండా నిర్మాణాలను పూర్తి చేయకుండా ఉంచడం వలన మందుబాబులకు అడ్డాగా మారిందని తక్షణమే అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇదే పరిధిలో ఉన్న డబుల్ బెడ్ రూమ్ నిర్మాణాలు కూడా లబ్ధిదారుల ఎంపిక చేసి కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడం వలన మధ్యలోనే నిలిపివేశారని వెంటనే రాజీవ్ గృహకల్ప, డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో లబ్ధిదారులను సమీకరించి పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, మాదారపు వెంకటేశ్వర్లు, వజ్జ సురేష్, పవన్ పాసి, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## సాదాబైనామాపై హైకోర్టు స్టే ఎత్తివేయడంతో రైతు కళ్ళల్లో ఆనందం

### రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** సాదాబైనామాపై హైకోర్టు విధించిన స్టేను ఎత్తివేయడంతో రైతుల్లో హర్షాతిరేకాలు, కళ్ళల్లో ఆనందం వ్యక్తం అయిందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండల రెవిన్యూ అధికారి కార్యాలయంలో శుక్రవారం కొత్వాలతో పాటు కాంగ్రెస్ నాయకులు తహసీల్దార్ దారా ప్రసాద్తో సాదా బైనామా విధానాలపై చర్చించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ రెవిన్యూ వ్యవస్థలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన ధరణి పోర్టల్ తో రాష్ట్ర రైతులందరూ అనేక భూ సమస్యలతో ఎన్నో ఇబ్బందులకు గురి అయ్యారన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధరణి రద్దు చేసి, భూభారతి చట్టం తీసుకువచ్చిందనీ, రైతు సదస్సులు ఏర్పాటు చేసి, వారినుండి దరఖాస్తులు సేకరించిందన్నారు. సాదాబైనామాతో త్వరలో రైతుసమస్యలు తీరనున్నాయనీ, భూసమస్యలకు పరిష్కారం లభించనున్నదన్నారు. రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ సహకార శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు , కాంగ్రెస్ మంత్రి వర్గానికి తెలంగాణా రాష్ట్ర రైతుల పక్షాన కొత్వాల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఆర్.ఐ నళిన్ కుమార్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ జాలె జానకి రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, ఎల్. డి. ఎం. కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, కాంగ్రెస్ నాయకులు కాపర్తి వెంకటాచారి, కందుకూరి రాము, దారా చిరంజీవి కలగట్ల నాగిరెడ్డి, ఉండేటి శాంతివర్ధన్ అలెక్స్, తదితరులు పాల్గొన్నారు.

## వినాయక చవితి ఉత్సవాల్లో శుభాకాంక్షలు తెలిపిన యువ హీరో చిన్ను



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)–** వినాయక చవితి పండుగ సందర్భంగా మూడో రోజు జరుగుతున్న నవరాత్రుల ఉత్సవాలు చింత చెట్టు గణపతి నవరాత్రులను బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరుగుతున్న నవరాత్రులకు శుక్రవారం రోజు పాల్వంచకు చెందిన కోరే చిన్ను వినాయక ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఆయన తొలిసారిగా ఐలవ్యు రా అనే సినిమాలో హీరోగా నటించగా సెప్టెంబరు ఐదవ తారీఖున విడుదల కానుంది ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు పూజారి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ మాజీ కార్యదర్శి కొమ్మవరపు ఆదాము బిల్డింగ్ కన్స్ట్రక్షన్ ఆల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అధ్యక్షుడు ఉత్సవ కమిటీ సభ్యులు కోరే కృష్ణ, ధారావత్ గోపి, నంది కోటయ్య, పెనుమూడి పున్నారావు, రామడుగు రామాచారి, సంకుంతుల రామకృష్ణ, జనోదు శంకరాచారి, కాసుల రమేష్, నల్లి సురేష్, కాసర్ల రామారావు, బందారు రమణ, బురుజు కింది రమేష్, అరెళ్ళ ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మల్లు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు




**జ్యోతి వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్, అన్నదానం**

**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) –** డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, అమ్మ ఫౌండేషన్ ఛైర్మన్ మల్లు నందిని విక్రమార్క దంపతుల కుమారుడు సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు వేడుకలు వీరాపురం రామలక్ష్మణ్ రావు, ఎంఎ .సవీర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణపరిధిలోని జ్యోతి వృద్ధాశ్రమంలో కేక్ కటింగ్ చేసి అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరాపురం రామలక్ష్మణ్ రావు మాట్లాడుతూ సూర్య విక్రమాదిత్య పుట్టినరోజు సందర్భంగా వృద్ధుల ఆశ్రమంలో అన్నదానం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అన్ని దానాలలో కల్లా అన్నదానం మిన్న అని,అన్నం పరబ్రహ్మ స్వరూపం అని వృద్ధులకు అన్నదానం చేయటం గొప్ప కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎంఎ .రజాక్, కాసుల వెంకట్,టిపిసిసి సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఖమ్మం పార్లమెంట్ సోషల్ మీడియా ఇంచార్జ్ వీరాపురం రామలక్ష్మణ్ రావు, గౌసిద్దున్, మాజీ వార్డు కౌన్సిలర్లు తంగెళ్ళ లక్ష్మణ్,పల్లెపు లక్ష్మణ్ ,మోరే రమేష్,డాక్టర్ ముజాహిద్ ఖాన్, కొత్తగూడెం నియోజకవర్గం సేవాదళ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూరేటి నరేష్, యువజన కాంగ్రెస్ నాయకులు ఎంఎ. సవీర్, సామంతుల శంకర్, ఎంఎ .రహమాన్, బీర రాము,ఆరెపల్లి అశోక్, బీర రవి,మొగిలిపాక శ్రీనివాస్,పద్మ రావు, ప్రవీణ్, సృజన్, నవిత్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# నరసింహారావు కాలనీలో సూపర్ బజార్ నిర్మించాలి

**సూపర్ బజార్ ఎండి ని కలిసిన వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్**



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్న్యూస్)–** కొత్తగూడెం ఏరియాలోని పి.వి నరసింహారావు కాలనీలో సూపర్ బజార్ కట్టించాలని, ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, యూనియన్ నాయకులతో కలిసి సూపర్ బజార్ ఎండి విలాస్ శ్రీనివాస్ పోతేదార్‌ను శుక్రవారం కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్తుపల్లి లోని జేవిఆర్ఓసి, కిష్టారం ఓ.సి.పి, లలో పని చేయుచున్న ఉద్యోగులు, కుటుంబ సభ్యులు ప్రతిరోజు పివిఎన్ కాలనీ నుండి రెండు కిలోమీటర్లు వెళ్లి నిత్యవసర సరుకులు తీసుకురావడంలో ఇబ్బంది కలుగుచున్నందని తెలిపారు. కాలనీలోనే సూపర్ బజార్ ఏర్పాటు చేసినచో సింగరేణికి, ఉద్యోగులకు సదుపాయం కల్పించినట్లు అవుతుందని, ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా డిమాండ్ చేయడం జరిగింది. సమస్య పై సానుకూలంగా స్పందించిన ఎండి ఈ సమస్యల్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీతారామరాజు, ఎం.కొమరయ్య, పోశం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిజియోథెరపీ డెంటల్ క్లినిక్ ప్రారంభం





**హాజరైన డా. నాగరాజు సాబీర్ పాషా, నయీమ్ ఖురేషి**

**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా కేంద్రమైన కొత్తగూడెంలోని ఓల్డ్ డిపో ఏరియాలో ఎస్ వివిఎస్ ఫిజియోథెరఫీ, డెంటల్ క్లినిక్ నూతనంగా ప్రారంభోత్సవం జరిగింది. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం లో సాబీర్ పాషా హాజరై మాట్లాడుతూ సేవా దృక్పథంతో ప్రైవేటు ఆస్పత్రులు వైద్య సేవలు అందించాలని వైద్యరంగంలో కొత్తగూడెం పట్టణం బలపడటం హర్షనీయమని వైద్య సేవలు పేదవర్గాల హక్కుగా మారే రోజులు రావాలని కోరారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్ వెంకన్న, డా. ఉషారాణి,డా.బి గాంధీ,డా. విజయకుమార్,రాష్ట్ర మైనారిటీ నాయకులు నయీమ్ ఖురేషి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, ఉర్దూగర్ సెక్రటరీ షరీఫ్, ఫైజుద్దీన్, రవి, కిరణ్, తేజ, మాజీ కౌన్సిలర్లు యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణా చారి తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి

**టీబిజికెఎస్ ఆధ్వర్యంలో జి.ఎం శాలేం రాజుకు మెమోరాండం అందజేత**



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్ న్యూస్) –** కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ కోరారు. దీనిలో భాగంగా శుక్రవారం టీబిజికెఎస్ ఆధ్వర్యంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై కొత్తగూడెం ఏరియా జిఎం శాలెం రాజుకి మెమోరాండం అందచేశారు. అనంతరం కాపు కృష్ణ మాట్లాడుతూ సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించి లాభాలపై 35% వాటా ప్రకటించాలని, కార్మికులకు ఆదాయ పన్ను రద్దు చేయాలన్నారు. పేర్క్ మీద పన్ను యజమాన్యమే చెల్లించాలని, అనారోగ్య సమస్యలతో మెడికల్ బోర్డు కు వెళ్లే కార్మికులందరికీ అన్ఫిట్ చేయాలన్నారు. జూలై నెలలో ఫిట్ ఫర్ సేమ్ జాబ్ ఉత్తర్వులు ఇచ్చిన 50 మందికి తిరిగి మెడికల్ పిలిచి వారంద ని అన్ఫిట్ చేయాలన్నారు. వేలంపాటతో సంబంధం లేకుండా సింగరేణి నూతన బొగ్గు గనులను కేటాయించాలని, సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం చెల్లించవలసిన రూ 43 వేల కోట్ల బకాయిలను సింగరేణి ప్రాంత ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మెడికల్, ట్రైనింగ్ అయిన డిపెండెంట్‌లకు వెంటనే నియామక పత్రాలు ఇవ్వాలని, ఈ మెమొరాండంను ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్‌కి పంపి వెంటనే సమస్యలు పరిష్కారం అయ్యే విధంగా చూడాలని జిఎంని కోరారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,సెంట్రల్ కౌన్సిల్ మెంబర్ మాదాసు ఈశ్వరరావు, గిన్నారపు ఎంటెక్ మహేందర్, బ్రాంచ్ సెక్రటరీలు మారపాక తిరుపతి, కొమరవెల్లి అశోక్, ఫిట్ సెక్రెటరీ నమిల్ల వెంకటేశ్వర్లు, గాద సుజా శ్రీనివాసరావు, కె.శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ



**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్న్యూస్) –** మండలపరిధిలోని శ్రీనగర్ లో వినాయక మండపంలో శ్రీనగర్ సీనియర్ మాజీ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో ఘనంగా కుంకుమ పూజ నిర్వహించారు. మహిళలు అందరూ అధిక సంఖ్యలో పూజలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు,నాగశ్రీ ,రమాదెవి, పద్మావతి ,రాజమ్మ, శారద, శ్రవంతి ,సుజాత ,కళ్యాణి, శోభారాణి ,వెంకటలక్ష్మి , తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ జీ ఎఫ్ ఆధ్వర్యంలో అన్న దానం



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)–** ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఐఎస్‌జీఎఫ్), ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో ఉమెన్స్ గిల్డ్ సభ్యురాలు చుంచు అంజమ్మ కుమారుడు సాయికుమార్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం రాత్రి బస్టాండ్ సెంటర్,పోస్టాఫీసు సెంటర్లలో నిరుపేదలకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా భోజన ప్యాకెట్ లు,వాటర్ బాటిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎస్‌జిఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ లోగాని శ్రీనివాస్, ఉమెన్స్ గిల్డ్ కోఆర్డినేటర్ లోగాని జ్యోతి రాణి ,ఎస్జిఎఫ్ ఉమెన్స్ గిల్డ్ సభ్యురాలు చుంచు అంజమ్మ పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటే అన్ని విఘ్నాలు తొలగిపోతాయి...

**మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి**



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** విఘ్నేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటే అన్ని విఘ్నాలు తొలగిపోతాయాని మాజీ కౌన్సిలర్ రుక్మాంగాధర్ బండారి పేర్కొన్నారు. శుక్రవారం కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రి వెనుక ఏర్పాటు చేసిన గణపతి మండపాని ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని విగ్నేశ్వర స్వామి ని వేడుకున్నారు. సనాతన సంప్రదాయాలు పండుగ విశిష్టతను పరీక్షించాలని బండారి కోరారు. తెలంగాణ ప్రజలను వరద బీభత్సం నుండి కాపాడాలని వేడుకున్నారు. పూజలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో విగ్నేశ్వర భక్త మండలి సభ్యులు రాస కట్ల శ్రీను , రామకృష్ణ, సాయి, సన్నీ,శ్రీనివాసు,బబులు మరియు భక్తులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలను సందర్శించిన బిజెపి నేత



**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్)–** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సెలింగ్ సభ్యులు కుంజా ధర్మ భద్రాచలం మండల కమిటీ పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పట్టణం లో ఏర్పాటుచేసిన గణపతి నవరాత్రుల మండపాలను సందర్శించారు.. ఈ నేపథ్యంలో ధర్మ మాట్లాడుతూ గణపతి నవరాత్రులు తొమ్మిది రోజులు భక్తులుఎంతో భక్తిశ్రద్ధలతో ఘనముగా జరుపుకుంటారని ప్రతి మనిషి జీవితంలో భక్తి అవసరమని భక్తితోనే ఒకరిపై ఒకరికి ప్రేమ ఉంటుందన్నారు. నిజంగా ఒక మనిషి జీవితంలో భక్తితో దేవునికి దగ్గర అవడం ఎంతో ధన్యత అన్నారు. ఈ నేపథ్యంలో ఉండ్రాలయ్య దీవెనలు అందుకున్నారు. బిజెపి రాష్ట్ర నేత ధర్మాను పార్టీ శ్రేణులు శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ కుంజా ధర్మ, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, మాజీ మండల అధ్యక్షులు సీనియర్ నాయకులు ములిశెట్టి రామ్మోహన్ రావు. మండల ఉపాధ్యక్షులు షేర్ శ్రీనివాస్, ఓబిసి మోర్చా డివిజన్ నాయకులు దేవరపల్లి వెంకటేశ్వరరావు. యువ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ములిశెట్టి నిఖిల్, జిల్లా కార్యదర్శి అన్నం హరీష్, మండల అధ్యక్షుడు అన్నం సాయి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భట్టి విక్రమార్క తనయుడు జన్మదిన వేడుకలు



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క తనయులు సూర్య విక్రమాదిత్య జన్మదిన వ్వేడుకల సందర్భంగా భట్టి యువసేన ప్రెసిడెంట్ దంతోజు నవీన్ కుమార్ ఆధ్వర్యంలో పెగళ్లపాడు లో కేక్ కటింగ్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దేవ నాయక్ , నాయకులు లక్కినేని మురళి, జింకల రాజు, ఈశ్వర చారి, గోవర్ధన్, శ్రీకాంత్, లింగమల్లు, రాహుల్ పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలిసిన మెజిస్ట్రేట్ దుర్గా భవాని



**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు హైదరాబాద్ పంజాగుట్టలోని శ్రీనగర్ కాలనీకి చెందిన దుర్గా భవాని భద్రాచలం అదనపు జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్‌గా నియమితులయ్యారు. శుక్రవారం ఆమె భద్రాచలం ప్రిన్సిపల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ వి. శివ నాయక్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మెజిస్ట్రేట్ దుర్గా భవాని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్‌ను జిల్లా కోర్టులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# సింగరేణి హెడ్ ఆఫీస్ హౌస్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు యూనిఫాం పంపిణీ



**కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్)–** సింగరేణి హెడ్ ఆఫీస్ హౌజ్ కీపింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు శుక్రవారం నాడు కాంట్రాక్టర్ పల్లము రాములు గారు మరియు సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్–ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య,ఉపాధ్యక్షులు కేడబ్ల్యు క్రిస్టఫర్ ల చేతుల మీదుగా యూనిఫామ్ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ నాయకులు మాట్లాడుతూ యూనిఫామ్ ను అందజేసిన కాంట్రాక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. కాంట్రాక్ట్ కార్మికులందరూ కంపెనీ నిబంధనల ప్రకారం తప్పక యూనిఫామ్ ధరించి విధులకు హాజరుకావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ బి సత్యనారాయణ,ఎం చంద్రశేఖర్, సిహెచ్ శ్రీను, సుభద్ర,లక్ష్మి, ఆదిలక్ష్మి ,సతీష్,గోపి, సురేష్,రాము తదితరులు పాల్గొన్నారు.

# పదవీ విరమణ పొందుతున్న డైరక్టర్ డి.సత్యనారాయణ రావుకి ఆత్మీయ సన్మానం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి సంస్థ డైరక్టర్ (ఈ అండ్ ఎం) డి.సత్యనారాయణ రావు ఈ నెల 31 వ తేదీన పదవీ విరమణ పొందనున్నారు. ఈ క్రమంలో శుక్రవారము సింగరేణి ప్రధాన కార్యాలయ డైరక్టర్ (ఈ,ఎం) ఛాంబర్ లో కార్పొరేట్ పరిధిలోని జనరల్ మేనేజర్లు, ఈ అండ్ ఎం అధికారులు యూనియన్ నాయకులు డైరక్టర్ డి.సత్యనారాయణ రావు కిపుష్పగుచ్చాలను అందజేసి శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... సుమారు 40 సంవత్సరాల సుధీర్ఘ సర్వీసులో పలు పదవుల్లో సింగరేణి సంస్థ లో పలు పదవుల్లో వారు క్రమ శిక్షణ తో, అంకిత భావముతో విధులు నిర్వహించి స్నేహపూర్వకంగా అందరి మన్ననలు పొందారని తెలిపారు. తనదైన శైలిలో పని చేశారని, ముఖ్యముగా సింగరేణి సంస్థలో సోలార్ అభివృద్ధి లో ముఖ్య పాత్ర పోషించారని తెలిపారు. పదవీ విరమణ అనంతరం వారి శేషజీవితం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో గడపాలని కోరుకున్నారు.

# వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందివ్వండి



ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వినతిపత్రం ఇచ్చిన మాస్ లైన్ ప్రజా పందా నాయకులు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం అందివ్వాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పందా ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు శుక్రవారం వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కు వినతి పత్రం అందించారు. ఎమ్మెల్యే తొ నాయకులు మాట్లాడుతూ అతి భారీ వర్షాలతో రైతుల పంటలకు తీవ్ర నష్టవాటిల్లిందని, వరద ప్రవాహంతొ పంట పొలాలు బురదతో మేట వేసాయని పేర్కొన్నారు. జూలూరుపాడు మండలంలో జడలచింత జూలూరుపాడు గ్రామాల మధ్య తుమ్మల వాగు వద్ద,అన్నారుపాడు అలుగు వాగు వద్ద,పడమట నరసాపురం నుంచి బేతాలపాడు వెళ్లే మార్గంలో తుమ్మల వాగులపై కొన్ని ఏళ్ల క్రిందట కట్టిన వంతెనలు, చెప్టా లుఉన్నాయని,భారీ వర్షాలు కురిస్తే వంతెనలు పొంగి ప్రవహిస్తున్నాయని,ప్రజలు రాకపోకలకు ఇబ్బందులకు గురవుతున్నారని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కు వివరించారు. వాగులపై హై లెవెల్ బ్రిడ్జిల నిర్మాణం చేపట్టాలని ఎమ్మెల్యే ను కోరారు. వరదలకు నష్టపోయిన మండల రైతుల పంటలకు ఎకరానికి రూ 15 వేలు నష్టపరిహారం అందివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు జాటోతు కృష్ణ,బానోతు ధర్మ,ఖమ్మం జిల్లా నాయకులు పుల్లయ్య, కంకణాల అర్జున్ రావు, మండల నాయకులు లక్ష్మణరావు, బాబు,వీరభద్రం,నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకి కనీస వేతనం రూ 26 వేలు ఇవ్వాలి

**సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కే బ్రహ్మాచారి.**

**ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలి**

**వేతనంతో కూడిన సెలవులు ప్రకటించాలి**

**సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా**






**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)–** కార్మికులకు కనీస వేతనం అమలు కావడంలేదని, రూ 12 వేల లోపే వేతనాలు ఇస్తున్నారని , 12 గంటల వరకు పని చేసే విధానాన్ని రద్దు చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షుడు కే బ్రహ్మాచారి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద షాప్ ఎంప్లాయిస్ ,పెట్రోల్ బంక్ వర్కర్స్ ,గ్రామపంచాయతీ కార్మికులు, బేకరీ కార్మికులు, స్వచ్ఛమిత్ర కార్మికులు ,ఆటో డ్రైవర్లు, క్యాజువల్ కార్మకులు, వివిధ ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులు, వివిధ రంగాల్లో రోజువారి వేతనంతో పనిచేస్తున్న కార్మికులతో భారీ ధర్నాను నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమనికి జిల్లా ఉపాధ్యక్షులు దొడ్డ రవికుమార్ అధ్యక్షతన వహించగా జిల్లా అధ్యక్షులు కె బ్రహ్మాచారి మాట్లాడుతూ వివిధ పని ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికులకు శ్రమను దోపిడీ చేస్తూ అతి తక్కువ వేతనాలతో జీవితాన్ని గడుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత వారం రోజుల నుండి వివిధ పని ప్రాంతాల్లో పనిచేస్తున్న కార్మికుల వద్ద సమగ్ర సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సర్వేలో 12 గంటలు పని చేస్తున్నట్లు, సరైన వేతనం ఇవ్వకుండా శ్రమను దోచుకుంటున్నారని ,కనీస సౌకర్యాలు లేక కార్మికుల ఇబ్బందులు పడుతున్నారనీ, మహిళలకు రెస్టు రూమ్ లు , వాష్రూమ్స్ లేక సమస్యల లోగిల్లో నెట్టివేయబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇచ్చే వేతనాలు కూడా సకాలంలో ఇవ్వకుండా రెండు నెలలు మూడు నెలలకు ఒకసారి వేతనాలు ఇస్తున్నారన్నారు. ఇలా వేతనాలు ఇవ్వడం వల్ల నెలవారి ఈఈఏంఐ , అప్పులు ఎలా కట్టాలో అర్థం కాని పరిస్థితి ఉందన్నారు. ఈఎస్ఐ,పిఎఫ్ సౌకర్యం లేక అనారోగ్య పాలవుతున్న కార్మికులకు సంబంధిత యాజమాన్యాలు పట్టించుకోవడం లేదన్నారు. నెలకు 30 రోజులు పని చేస్తున్నారని ప్రతి ఆదివారం వేతనంతో కూడిన సెలవులు కూడా ఇవ్వడం లేదన్నారు. అట్టి యాజమాన్యాలపై సంబంధిత కార్మిక శాఖ అధికారులు దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వకుండా అతి తక్కువ జీతాలతో కార్మికుల శ్రమను దోచుకుంటున్న పద్ధతిపై ప్రభుత్వం కార్మికుల శాఖ అధికారులు దృష్టి పెట్టి అట్టి కార్మికుల పట్ల న్యాయం చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత లేకుండా నెలవారి జీతాలు సరిగా రాకుండా అరకొర వేతనాలతో కుటుంబం గడవాలంటే అప్పుల పాలు అవుతున్నారన్నారు .సకాలంలో ఆ అప్పులు తీర్చలేక చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు .ఈ హత్యలకు కారణం ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా శ్రమకు గురవుతున్న కార్మికులను రక్షించే బాధ్యత ప్రభుత్వానిదే అని అన్నారు. కార్మికుల సమస్యలు గుర్తించి వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి జీలకర్ర పద్మ, జిల్లా సహాయ కార్యదర్శి కే సత్య , జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ ,తాళ్లపల్లి కృష్ణ, నిమ్మల మధు, లిక్కి బాలరాజు, వివిధ రంగాల కార్మిక సంఘం నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# న్యూ బిగ్ బజార్ సూపర్ మార్కెట్ ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్



పాల్గొన్న టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సిపిఐ జిల్లా సెక్రటరీ సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్) –** కొత్తగూడెం పట్టణంలోని న్యూ బిగ్ బజార్ సూపర్ మార్కెట్ ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ శుక్రవారం ప్రారంభించారు. ఈ ప్రారంభం కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా టీపీసీసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు, సిపిఐ జిల్లా సెక్రటరీ సాబీర్ పాషా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు అభివృద్ధిలో ముందుకు దూసుకెళ్తున్న కొత్తగూడెం పట్టణంలో సామాన్యులకు అందుబాటులో ఉండే విధంగా మెగా సూపర్ మార్కెట్ గా బిగ్ బజార్ ను నెలకొల్పడం అభినందనీయమన్నారు. అభివృద్ధిలో ఏమాత్రం వెనకడుగు వేయకుండా హైదరాబాద్ లాంటి మహానగరాలకు దీటుగా వ్యాపార సంస్థలు కొత్తగూడెంలో నెలకొల్పడం చూస్తుంటే జిల్లా కేంద్రం ఎంతగా అభివృద్ధి చెందిందో స్పష్టంగా అర్థమవుతుందని తెలిపారు.

## జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, షూటర్ మారియాను అభినందించించిన కమీషనర్ అఫ్ పోలీస్

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



జాతీయ క్రీడా దినోత్సవ సందర్భంగా, ఖమ్మం జిల్లా కూసుమంచి కి చెందిన, రైఫిల్ షూటింగ్ యువ క్రీడాకారిణి, ఐ పి యస్ సి గోల్డ్ మెడలిస్ట్, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత, కుమారీ మారియా ని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా, జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్ దత్ తన కార్యాలయం లో శాలువాతో సత్కరించారు, మారియా పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ క్రీడలో, ఇండియా టీమ్ సెలక్షన్ ట్రయల్స్ లో అర్హత సాధించి జిల్లా, రాష్ట్ర మరియు దేశ ప్రతిష్టను పెంపొందించాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమం లో రాజ్యాంగ పరిరక్షణ వేదిక జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలీ, జర్నలిస్ట్ జానీపాషా మారియా తండ్రి మహమ్మద్ ఖదీర్ సోదరుడు ఎహెసాన్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ...ఇండియా తరపున రిప్రెజెంట్ చేయాలి..

**-జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రైఫిల్ షూటర్ మారియాను అభినందించించిన సయ్యద్ సాదిక్ అలి..**

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



రైఫిల్ షూటింగ్ క్రీడా విభాగంలో అంతర్జాతీయ స్థాయిలో రాణిస్తూ... ఇండియా తరపున రిప్రెజెంట్ చేయాలని రాజ్యాంగ పరిరక్షణ వేదిక సంస్థ ఫౌండర్, జాతీయ అధ్యక్షులు సయ్యద్ సాదిక్ అలి అన్నారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రైఫిల్ షూటర్ మారియాను ఆయన అభినందించి శాలువాతో ఘనంగా సత్కరించారు.ఖమ్మం జిల్లా కూసుమంచి కి చెందిన, రైఫిల్ షూటింగ్ యువ క్రీడాకారిణి, ఐ. పి. యస్. సి. గోల్డ్ మెడలిస్ట్, ప్రైడ్ ఆఫ్ తెలంగాణ అవార్డు గ్రహీత, కుమారీ మారియా అద్భుత క్రీడా ప్రతిభను, అమె కృషి, పట్టుదలను ప్రశంసించారు..మారియా పది మీటర్ల ఎయిర్ రైఫిల్ షూటింగ్ క్రీడలో, ఇండియా టీమ్ సెలక్షన్ ట్రయల్స్ లో అర్హత సాధించి జిల్లా, రాష్ట్ర, దేశ ప్రతిష్టను పెంపొందించాలని ఆయన ఆకాంక్షించారు, ఈకార్యక్రమంలో జర్నలిస్ట్ జానీపాషా, మారియా తండ్రి మహమ్మద్ ఖదీర్, సోదరుడు ఎహెసాన్ తదితరులు పాల్గొన్నారు.

## ముజాహిద్ ను మర్యాదపూర్వకంగా కలిసిన:తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యులు

**ఖమ్మం సూర్యమేజర్ న్యూస్:-**





ఇటీవల ఖమ్మం జిల్లామైనార్టీ సంక్షేమ శాఖ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన మహమ్మద్ ముజాహిద్ ను శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని మైనార్టీ సంక్షేమ శాఖ ఛాంబర్ లో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. పూల మాల వేసి , శాలువా కప్పి , ఘనముగాసన్మానించారు. ఈ కార్యక్ర మంలో తెలంగాణ మైనార్టీ గ్రామీణ వైద్యుల సంఘం వ్యవస్థాపకులు షేక్ నజీరుద్దీన్ , ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఎస్.కె. హసన్ ( ముష్టికుంట్ల ) , గౌరవ అధ్యక్షులు నేరడ హసన్ , జిల్లా ప్రధాన కార్యదర్శి జానీ మియా , జిల్లా కార్యదర్శి అఫ్జల్ , కార్యవర్గ సభ్యులు మన్సూర్ అలీ , నేలకొండపల్లి అధ్యక్షులు ఎస్.కె . సోనియా , నాయకులు అమీరు , శ్రీరామగిరి జానీ మియా. సయ్యద్ అతావుల్లా. షేక్ యాకూబ్ బాషా. మురళి.తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారి మహమ్మద్ ముజాహిద్ కు అభినందనలు తెలిపారు.

# సమస్యల సుడిగుంటలో కొత్తలంకపల్లి

**- సమస్యలు పరిష్కరించాలని డిమాండ్.**

**- సిపిఎం పార్టీ ధర్నా - వినతి పత్రం అందజేత.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**







కొత్త లంకపల్లి గ్రామపంచాయతీ సమస్యలకు నిలయంగా ఉందని సిపిఎం సర్వేలో వెల్లడి అయిందనితక్షణమే పరిష్కారం యాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు డిమాండ్ చేశారు. సిపిఎం లంకపల్లి గ్రామ శాఖ ఆధ్వర్యంలో కొత్తలంక పల్లి గ్రామపంచాయతీ వద్ద లంకపల్లి గ్రామ సమస్యలపై ధర్నా చేపట్టారు. కొత్తలంకపల్లి ప్రజలు అనేక సమస్యలతో అల్లాడిపోతున్నారని కొత్తలంకపల్లి గ్రామంలో మంచినీళ్లు, చెత్తాచెదారంతో దుర్వాసన, శిథిలావస్థకు చేరుకున్న పాఠశాల, సుందరయ్య కాలనీ మురికి నీటితో నిండిపోవడం ఇతర సమస్యలు పరిష్కారం చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం ముందు సిపిఎం నాయకత్వాన ధర్నా నిర్వహించారు. గ్రామపంచాయతీ కార్యదర్శి కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యుడు చలమాల విఠల్ రావు మాట్లాడుతూ, కొత్తలంక పల్లి గ్రామపంచాయతీ పరిధిలో సమస్యల తక్షణమే పరిష్కారం చేయాలని, అధికారులు వెంటనే స్పందించాలని ఆయన కోరారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి తిరుపతిరావు పాల్గొని మాట్లాడుతూ, మంచినీటి సమస్య మురుగునీటి సమస్య చెత్తాచెదారం సమస్యలను పరిష్కారం చేయటంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని, గ్రిడ్ ఆర్డబ్ల్యూఎస్ అధికారులు తక్షణమే పరిష్కారానికి కొనుకోవాలని, గత ఐదు సంవత్సరాల నుంచి వాటర్ ట్యాంక్ పనిచేయకపోతే అధికారులు నమ్మకండిగా వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు, ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యుడు తడికమళ్ళ చిరంజీవి, పోతిని కొరయ్య, పోతన బుచ్చాలు, చిలక రమణ, కాలసాని శ్రీనివాసరావు, గుడిమెట్ల బాబు, పోతిని సత్యనారాయణ, గొల్లమందల సరస్వతి, %హెన్%.సర్దార్, వట్టిగ బజార్, పి. లక్ష్మయ్య, రేసు పద్మ, చిలకా రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి తనయుడి జన్మదిన వేడుకలు



**బోనకల్ ఆగస్టు 23, సూర్య (మేజర్ న్యూస్):**
మండలంలోని బోనకల్, రావినూతల తదితర గ్రామాల్లో శుక్రవారం ఉప ముఖ్యమంత్రి తనయుడు మల్లు సూర్య విక్రమాదిత్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తండ్రిని మించిన తనయుడిగా విక్రమాదిత్య ప్రజల మన్ననలను పొందాలని ఆకాంక్షించారు. యువతలో మంచి గుర్తింపు ఉన్న యువ నాయకుడిగా ముందుకు వెళ్తున్నాడని, మరెన్నో పుట్టిన రోజులను జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, మధిర ఆత్మ కమిటీ చైర్మన్ కర్నాటి రామ కోటేశ్వరరావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ తోట జనప్రియ కుమార్, మండల కాంగ్రెస్ నాయకులు పిల్లలమర్రి నాగేశ్వరావు, భూక్య సైదా నాయక్, బిపి నాయక్, చేబ్రోలు వెంకటేశ్వర్లు చేబ్రోలు రమ, యర్రంశెట్టి సుబ్బారావు, భద్రు నాయక్, పాసంగలపాటి కోటేశ్వరరావు, మరీదు శ్రీను, అంతోటీ వెంకటేశ్వర్లు, యార్లగడ్డ శ్రీనివాసరావు, తోటపల్లి స్వామి, హేమూన్, జ్వాలా, యార్లగడ్డ కృష్ణయ్య, గఫూర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు బోనకల్ కు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ రాక

**బోనకల్, ఆగస్టు 23సూర్య (మేజర్ న్యూస్):**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ శనివారం బోనకల్ రానున్నట్లు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు కోట హనుమంతరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపాడు. స్థానిక ఎస్ఆర్ కళ్యాణ మండపంలో పించన్ల పెంపు కార్యక్రమంపై నిర్వహించే సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనున్నారని, కావున ముఖ్య కార్యకర్తలు, ప్రజలు హాజరు కావాలని కోరారు.

## ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



ముసాయిదా ఓటర్ల జాబితా పై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ యం. యర్రయ్య ను నేలకొండపల్లి మేజర్ పంచాయతీ మాజీ సర్పంచ్ లు రాయపూడి నవీన్, వెంకన్న,మాజీ ఎంపీటీసీ బొందయ్య లు శుక్రవారం కలిశారు.ఓటర్ల జాబితా పై పలు అభ్యంతరాలు వ్యక్తం చేశారు.ఒకే కుటంబం కు చెందిన ఓటర్ల కుటుంబ సభ్యులు ఒక వార్డులో...మరి కొంత మంది ఒక వార్డులో ఉన్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఓటర్ల లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేస్తే వెంటనే మారుస్తామని పేర్కొన్నారు.అదే విధంగా ఒక వార్డు కు చెందిన ఓటర్ల ఒకే చోట లేకుండా వీధులు చాలా దూరంలో ఉన్నాయని...ముఖ్యంగా 9 వార్డు నుంచి 13 వార్డు వరకు ఓట్లు ను ఒకే వార్డు ఒకే ప్రదేశం లో ఉండేలా చూడాలని కోరారు.అదే విధంగా పోలింగ్ కేంద్రాలకు కూడ అందుబాటులో ఉంచాలని కోరారు.వీటిని జిల్లా అధికారులతో చర్చించి నిర్ణయం తీసకుంటామని ఎంపీడీఓ తెలిపారు.అదేవిధంగా శనివారం జరిగే రాజకీయ నాయకుల సమావేశమును విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బచ్చలకూరి నాగరాజు గుడిబోయిన వెంకటేశ్వర్లు, కడియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష

**బోనకల్ ఆగస్టు 23, సూర్య (మేజర్ న్యూస్):**



అభివృద్ధి సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీకి శ్రీరామరక్ష అని కాంగ్రెస్ పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముష్టికుంట్ల గ్రామంలో శుక్రవారం బిఆర్ఎస్ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అనేక సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ప్రజలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారన్నారు. మధిర నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తున్న డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అండగా నిలవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో ముష్టికుంట్ల గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బంధం నాగేశ్వరరావు. మధిర మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బంధం శ్రీనివాసరావు, గ్రామ శాఖ అధ్యక్షులు , సొసైటీ అధ్యక్షులు బోయినపల్లి వెంకటేశ్వర్లు.మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షేక్ షాజహాన్, ముస్తఫా, అమిరేసి సీతయ్య, బంధం. హుస్సేన్, పండగ లింగరాజు, సీతారాములు, షేక్ చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకు 50 ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ మంజూరు

**-మార్కెట్ ఆదాయం టార్గెట్ సాధించేందుకు కృషి**
**-రూ.150 కోట్లతో మిర్చి మోడల్ మార్కెట్ పనులు**
**-జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ.ఆలీం**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు 50 ఆటో మేటిక్ క్లీనర్స్ ను మంజూరు చేసినట్లు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి యం.ఏ. ఆలీం తెలిపారు.మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయం ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు.శనివారం నిర్వహించనున్న ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ అవగాహన కార్యక్రమం పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ...జిల్లాలో తొలిసారిగా ఆటోమేటిక్ ప్యాడీ క్లీనర్స్ వినియోగం పై నేలకొండపల్లి లో డేమో కార్యక్రమం ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా లోని అన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శులు సిబ్బంది కి అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. గతంలో ఉన్న 256 క్యాండీ క్లియరెన్స్ కు కొత్తగా వచ్చిన క్లియరెన్స్ కు అనుసంధానం చేసి వినియోగించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో తొలిసారిగా నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కు డ్రాయర్ ను మంజూరు చేసినట్లు తెలిపారు. జిల్లాలో గత సీజన్లో 232 ధాన్యం కొనుగోలు కేంద్రాలకు అదనంగా మరో 50 కేంద్రాలు ఈ సీజన్కు పెంచి అవకాశం ఉన్నట్టు తెలిపారు. మార్కెట్ నుంచి అందవలసిన పరికరాలను శబ్దం చేసినట్లు తెలిపారు. మార్కెట్ నుంచి అందాల్సిన పరికరాలను సిద్ధం చేసినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న మార్కెట్ కమిటీల ఆదాయం గత ఏడాది 63 కోట్లగాను 65 కోట్లు సాధించినట్లు తెలిపారు. ఈ ఏడాది 69 కోట్లు టార్గెట్గా ఇప్పటివరకు 15 కోట్లను సాధించినట్లు తెలిపారు. గడువులోపు లక్ష్యం పూర్తి చేస్తామని పేర్కొన్నారు. గత ఏడాది 1.80 లక్షల మెట్రిక్ టన్నుల పత్తి వచ్చినట్టు తెలిపారు. ఈ ఏడాది పత్తి సాగు పెరిగినందున మార్కెట్కు పత్తి దాదాపు రెండు లక్షల మెట్రిక్ టన్నుల పత్తి రావచ్చునని అన్నారు. పత్తికి రూ.8.110 మద్దతు ధరను చెల్లిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కు కామం రకం కు.రూ. 2369,గ్రేడ్ రకం కు రూ. 2389 మద్దతు ధరను చెల్లిస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో మిర్చి మోడల్ మార్కెట్ ను రూ.150 కోట్లతో పనులు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో కొత్తగా మంజూరైన మాత్యపల్లి మార్కెట్ కు స్థలం పరిశీలిస్తున్నట్లు తెలిపారు. శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి తో పాటు వివిధ శాఖల అధికారులు నేలకొండపల్లిలో జరిగే డెమోకు హాజరవుతున్నట్లు తెలిపారు.

# యువజన,ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ పోరాటాలు..

**-దేశంలో మోడీ డైవర్షన్ రాజకీయాలు ..**
**-సింగరేణి మండల మహాసభలో డీవైఎఫ్ఐ నాయకుడు చింతల రమేష్..**




**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఆగస్టు 29) సింగరేణి మండల యువజన, ప్రజా సమస్యలపై డీవైఎఫ్ఐ నిరంతరం సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు చింతల రమేష్ అన్నారు.శుక్రవారం కారేపల్లి మండల మహాసభ భాగం రామనర్సయ్య భవన్లో దారావత్ వినోద్ అధ్యక్షతన జరిగింది.ఈ మహాసభలో చింతల రమేష్ మాట్లాడుతూదేశంలో మోడీ డైవర్షన్ రాజకీయాలు నడిపిస్తున్నారని, మతం, యుద్ధం వైపు దృష్టి మరలుస్తూ తన అధికారాన్ని కాపాడుకుంటున్నాడని విమర్శించారు. యువతకు బీజేపీ మోడీ ప్రభుత్వం ఏడాది రెండు కోట్ల ఉద్యోగాల హామీ ఇచ్చారని,నేడు ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ పరం చేస్తూ నిర్వీర్యం చేస్తూ ఉన్న ఉద్యోగాలను తీసివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోని రాజ్యాంగ సంస్థలను తమగుప్పెట్లో పెట్టుకొని ఆధికారం కోసం బరితెగిస్తున్నారన్నారు. ప్రత్యేక ఓటర్ సవరణ (సర్)పేరుతో ప్రతిపక్షాల అనుకూల ఓట్లను తొలగిస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం యూత్ డిక్లరేషన్ అమలు చేయకుండా కల్లబల్లి కబుర్లు చెప్తూ కాలం వెళ్లదీస్తుందన్నారు.జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఖమ్మం జిల్లాలో బలమైన పోరాటాల రూపకల్పనకు ఆగస్టు 31న ఖమ్మం మంచికంటి భవన్ లో డీవైఎఫ్ఐ జిల్లా మహాసభలు జరుగుతున్నాయన్నారు. నూతన కమిటీ ఎన్నికడీవైఎఫ్ఐ సింగరేణి మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా ధారావత్.వినోద్, ఆదెర్ల వినయ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల ఉపాధ్యక్షులుగా చినుముల భరత్, నరేష్, కిన్నెర కిరణ్, గద్దం.దిలీప్, సహాయ కార్యదర్శులుగా నవీన్, నరేందర్, సంపత్, సాంబ కమిటీ సభ్యులుగా వెంకటేష్, శ్రీధర్, అనిల్, రణధీర్, సలీమ్, రఘు, నాగరాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సిఐటియు మండలకన్వీనర్ కె.నరేంద్ర,అదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్ష కిట్లు

**– పేదల పక్షపాతిగా రాష్ట్రంలో ప్రజాపాలన**
**– కూసుమంచి క్యాంపు కార్యాలయంలో కాటమయ్య కిట్ల పంపిణీలో మంత్రి పొంగులేటి**

**పాలేరు ఆర్ సి సూర్య మేజర్ న్యూస్**



ప్రమాదాల నివారణ కోసం కాటమయ్య రక్షక కిట్లను గీత కార్మికులు తప్పనిసరిగా వినియోగించాలని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి 80 మంది లబ్ధిదారులకు శుక్రవారం కాటమయ్య కిట్లను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... కల్లుగీత కార్మికులకు పూర్తి స్థాయిలో కాటమయ్య రక్షక కిట్లను అందించే దిశగా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా కుల వృత్తులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం నీటి వనరుల్లో చేప పిల్లల విడుదల, కల్లు గీత కార్మికులకు కాటమయ్య రక్షక కిట్ల పంపిణీ కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. ఈత చెట్లు ఎక్కే సమయంలో కార్మికులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా సాంకేతికంగా, శాస్త్రీయంగా కాటమయ్య రక్షక కిట్లను తయారుచేయడం జరిగిందని అన్నారు.200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. రైతులకు మద్దతుగా 21 వేల కోట్లతో 2 లక్షల వరకు పంట రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు జమ, క్వింటా సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ వంటి కార్యక్రమాలను అమలు చేశామని అన్నారు.దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి 7 లక్షల కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడత నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. రాబోయే



రోజులలో ప్రతి ఒక్క అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లను ప్రజా ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. గీత కార్మికుల సమస్యల తొలగించేందుకు ప్రభుత్వం భవిష్యత్తులో అనేక కార్యక్రమాలు చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ వేణుగోపాల్ రెడ్డి, కూసుమంచి మండల తహసీల్దార్ రవి కుమార్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సాహితీ జూనియర్ కాలేజీ విద్యార్థిని గద్దల సిరికి టేబుల్ టెన్నిస్ లో ఉత్తమ క్రీడాకారిణి అవార్డు




**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

జాతీయ క్రీడ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న క్రీడా సంబరాల్లో భాగంగా సర్దార్ పటేల్ స్టేడియంనందు జరిగిన జ్ఞానంద్ స్మారక పూర్వకంగా నిర్వహించిన జాతీయ క్రీడా దినోత్సవంలో టేబుల్ టెన్నిస్ క్రీడల నందు రాష్ట్ర ,జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పాల్గొంటూ, అత్యున్నత ప్రమాణాలు పాటిస్తూ ఉన్నత స్థితికి చేరిన టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి గద్దల సిరికి ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తమ క్రీడాకారిణి అవార్డు అందజేశారు. ఖమ్మం సాహితీ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యనభ్యసిస్తూ క్రీడల్లో రాణిస్తున్న సిరిని జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా క్రీడల అధికారి సునీల్ కుమార్ రెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి రవిబాబు సిరికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ మున్ముందు ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాక్షించారు. ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ కటికల క్రిస్టాఫర్ బాబు, జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు బాలసాని విజయ్, జిల్లా సెక్రెటరీ, కోచ్ సాంబమూర్తి, యస్ బి ఐ రీజనల్ మేనేజర్ రాజశేఖర్, యస్ బి ఐ మేనేజర్ ఇబ్రాహీం క్రీడాకారిణి అభినందించారు. సాహితీ జూనియర్ కాలేజీ చైర్మన్ నాగేశ్వరరావు, సెక్రటరీ అండ్ కరస్పాడెంట్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ అండ్ డైరెక్టర్ వెంకన్న, డైరెక్టర్ తిరుపతయ్య, అధ్యాపక, అధ్యాపకేతర బృందం సిరిని అభినందించారు.

## మామిల్లగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం



**ఖమ్మం, సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ ఆగస్టు 29:**

భారత హాకీ లెజెండ్, గా ప్రసిద్ధి చెందిన మేజర్ ధ్యాన్ చంద్ జయంతిని పురస్కరించుకొని, శ్రీ చైతన్య స్కూల్, మామిళ్లగూడెం బ్రాంచ్లో జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు.



ఈ సందర్భంగా విద్యా ర్థుల కోసం 100 మీటర్ల రేసులు, కబడ్డీ, స్కిప్పింగ్, చెస్ , క్యారమ్స్ వివిధ రకాల పోటీలు నిర్వహించారు.విద్యార్థులు ఉత్సా హంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు.విజేతలకు పతకాలు మరియు సర్టిఫికేట్లు అందజేశారు. “శ్రీ చైతన్యలో మేము విద్యతో పాటు క్రీడలకు కూడా ప్రాధాన్యం ఇస్తాము” అని డైరెక్టర్ శ్రీవిద్య గారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం చేతన్ ప్రిన్సిపల్ నీరజ ,అకాడమిక్ కోఆర్డినేటర్ కృష్ణారావు, డీన్ ఉమా, పిఈటీ కృష్ణ ,ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్యాక్స్ కేంద్రాల ద్వారా రైతులకు యూరియా సరఫరాకు చర్యలు

**- యూరియా పంపిణీలో చిన్న అవకతవకలు జరిగినా స్పాట్ లో సస్పెండ్**

**- కూసుమంచి క్యాంపు కార్యాలయంలో యూరియా సరఫరాపై సమీక్షించిన మంత్రి పొంగులేటి**

**పాలేరు ఆర్ సి సూర్య మేజర్ న్యూస్**



పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇక నుంచి ప్యాక్స్ కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు యూరియా సరఫరా జరగాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి యూరియా సరఫరాపై శుక్రవారం సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... ఏప్రిల్ నెల నుంచి కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన స్థాయిలో యూరియా సరఫరా చేయని కారణంగా కొంత యూరియా కొరత మన రాష్ట్రంలో ఉందని అన్నారు. రామగుండం ఆర్.ఎఫ్ .సి.ఎల్. ఉత్పత్తి సాంకేతిక సమస్యల వల్ల నిలిచిపోయిందని అన్నారు. ఖమ్మం జిల్లాకు రాబోయే 7 రోజులలో 1600 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ వస్తుందని అన్నారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ప్యాక్స్ సోసైటిల ద్వారా మాత్రమే రైతులకు యూరియా అందేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని అన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా క్రమ పద్ధతిలో రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎటువంటి తప్పులు జరగరాదని అన్నారు. గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అమ్మినట్లు రిపోర్టు ఉన్నప్పటికీ క్షేత్ర స్థాయిలో సమస్య ఉండటం ఆశ్చర్యకరంగా ఉందని అన్నారు. వ్యవసాయ సహకార సంఘాల ద్వారా యూరియా అమ్మకం యూనిట్లను పెంచాలని, సహకార శాఖ, వ్యవసాయ శాఖ, రెవెన్యూ శాఖ సిబ్బందిని డిప్యూటేషన్ లో తీసుకోవాలని, పోలీస్ అధికారుల సహకారం తీసుకోవాలని, రైతులకు నేరుగా యూరియా అందించేందుకు చర్యలు చేపట్టాలని అన్నారు. పాలేరు నియోజకవర్గంలో ఇక నుంచి ప్రైవేటు రంగానికి యూరియా బ్యాగ్ ఇచ్చే ఆస్కారం లేదని, వ్యవసాయ సహకార సంఘాల నుంచి అదనపు సబ్ సెంటర్లు ఏర్పాటు చేసి యూరియా పంపిణీ చేయాలని, సెప్టెంబర్ సీజన్ ముగిసే వరకు యూరియా అమ్మకాలకు అనుమతిస్తూ టెంపరరీ లైసెన్సులు జారీ చేయాలని అన్నారు. యూరియా పంపిణీలో ఎవరైనా చిన్న అవకతవకలకు పాల్పడిన స్పాట్ లో సస్పెండ్ చేయాలని జిల్లా కలెక్టర్ కు మంత్రి స్పష్టం చేశారు. ప్రతి సబ్ సెంటర్ వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. యూరియా పంపిణీ పర్యవేక్షణకు రెవెన్యూ డివిజన్ అధికారినీ నియమించాలని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు కల్లూరుకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ

**-ఆసరా పింఛను దార్లసభ విజయవంతం చేయగలరు**

**-ఎమ్మార్పీఎస్, వికలాంగుల హక్కుల పోరాట సమితి పిలుపు**

**కల్లూరు ఆగస్ట్29(సూర్య న్యూస్):**



ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ నేడు కల్లూరు రానున్న సందర్భంగా నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ఆసరా పింఛన్దారులు అధిక సంఖ్యలో పాల్గొని, కల్లూరు కృష్ణ మార్కెట్ యార్డ్ లో జరుగు సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆసరా పింఛన్లు పెంచుతామని గత ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నా కూడా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకోనందున ఆసరా పెంచుదారులు సెప్టెంబర్ నెలలో హైదరాబాదులో జరిగే బహిరంగ సభ విజయ వంతం కొరకు కల్లూరు లో నేడు జరుగుతున్న సభ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నిలబెట్టుకొని, వికలాంగుల ఆసరా పింఛన్దారులకు అండగా నిలవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ సభకు కులాలకు మతాలకు పార్టీలకు అతీతంగా వితంతువులు వికలాంగులు ఒంటరి మహిళలు వృద్ధులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు సునీల్ మాదిగ, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇన్చార్జి దారెల్లి వెంకటేశ్వరరావు, కల్లూరు మండల ఎంఆర్పిఎస్ నాయకులు ఖమ్మంపాటి పుల్లారావు, కొత్తపల్లి వెంకట్ేశ్వర్లు, వెంగళ వెంకటేశ్వర్లు,ఖమ్మంపాటి బాబూరావు నల్లగట్ల వేణు, నల్లగట్ల కోటేశ్వరరావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, మోదుగు రమేష్ ,మాతి పోగు రాము, టౌన్ అధ్యక్షులు ఆదూరు కిరణ్ కుమార్, మాజీ ఎంపీపీ జొన్నలగడ్డ గోపాలస్వామి, కిన్నెర యాకూబ్,జొన్నలగడ్డ నవీన్, కొరకొప్పు ప్రసాద్, మల్లాది ప్రసాద్, చెరుకుమల్లి శేఖర్ ఎంఆర్పిఎస్, ఎంఎస్ఎఫ్, విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి లో గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి ఉత్సవం

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




తెలుగు భాష వ్యవహారిక రూపాన్ని సంతరించుకోవడం కోసం తన జీవితాన్ని అర్పించిన వ్యవహారిక భాష ఉద్యమ స్ఫూర్తి గిడుగు రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో వ్యవహారిక భాషా దినోత్సవం జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ వ్యవహారిక భాష ఉద్యమం కారణంగానే తెలుగు భాష యొక్క విస్తరణ పెరిగిందని విద్యార్థులకు తెలుగు భాష పట్ల మక్కువ సులభంగా నేర్చుకోగలిగిన స్థాయి అందాయని అందుకు కృషి చేసిన మహానుభావులకు నివాళులర్పించారు.పాఠశాల ప్రిన్సిపల్ పి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ తెలుగు భాష పట్ల ప్రేమ గౌరవం కలిగి ఉండాలని ఎన్ని ఇతర భాషలు నేర్చుకున్న మాతృభాష యొక్క స్థాయి ఎన్నడు తగ్గదని మాతృభాషలో ప్రావీణ్యం లేని వారికి ఇతర భాషల పట్ల పాండిత్యం అవ్వదని అన్నారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నేడు మహా జననేత మందకృష్ణ మాదిగ నేలకొండపల్లికి రాక

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



నేడు మండల కేంద్రంలో ఉదయం 10 గంటలకు శ్రీకర గార్డెన్ ఫంక్షన్ హాల్లో జరుగు దివ్యాంగులు, వృద్ధులు, వితంతు వులు, ఒంటరి మహిళల ల హక్కుల సాధన కొరకు నేలకొండపల్లిలో జరిగే పాలేరు నియోజకవర్గ మహాసభకు బడుగు బలహీన వర్గాల ఆశా జ్యోతి పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరవుతున్నారని ఎం.ఎస్.పి కూసుమంచి మండల ఇంచార్జ్ వడ్లమూడి వెంకటేశ్వర్లు మాదిగ తెలియజేశారు.ఈ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజలు హాజరై సభను విజయవంతం చేయాలని కోరారు.

# భారీ వర్షాల నేపథ్యంలో ఖమ్మం..

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ల తో మాట్లాడిన మంత్రి తుమ్మల**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



.....గోదావరి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ జితేష్ పాటిల్ కి ఆదేశం....మున్నేరు వరద ఉధృతి పై అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ అనుదీఫ్ కి ఆదేశం ... భద్రాచలం వద్ద గోదావరి నది వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల ప్రజలను అలర్ట్ చేయాలని, రైతులు పశువులు కాపరులు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని అందుకోసం పోలీస్ సిబ్బంది సేవలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు. ...తాలిపేరు కిన్నెరసాని ప్రాజెక్టు పరివాహక ప్రాంతాలలో గల లోతట్టు గ్రామాల్లో వరద నీటి ఇబ్బందులు లేకుండా చూడాలని, వరదలతో పూర్తిగా నిండిన చెరువుల కట్టలు తెగే ప్రమాదం ఉన్నందున నీటి పారుదల శాఖ అధికారులు సిబ్బంది చెరువుల వద్ద పర్యవేక్షణగా ఉండాలని మంత్రి తుమ్మల ఆదేశాలు జారీ చేశారు......ఎగువ నుంచి భారీగా గోదావరి వరద ఉధృతి ఉన్నందున భద్రాచలం వద్ద గల కరకట్ట స్లూయిస్ లీకేజ్ కాకుండా, పట్టణంలో వర్షపు నీరు కరకట్ట వద్ద నిలవకుండా ఎత్తి పోసే మోటార్లను సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య సేవలు విషయంలో అప్రమత్తంగా ఉండాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు......ఖమ్మం వద్ద మున్నేరు కు వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని,జిల్లా వ్యాప్తంగా వరదల పట్ల జిల్లా యంత్రాంగం సహాయ చర్యలకు సన్నదంగా ఉండాలని కలెక్టర్ అనుదీఫ్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు.....కొణిజర్ల మండలంలో వాగులు ఉధృతంగా ప్రవహించే మార్గాల్లో వాహనాలను నిలిపివేయాలని కట్టలేరు ఉప్పొంగి పలు చోట్ల రహదారులు పై వరద నీరు పోటెత్తడంతో ఆ రహదారుల్లో ప్రయాణాలు నిలిపివేయాలని సూచించారు.జిల్లాలో పాలేరు మున్నేరు వైరా కట్టలేరు ఉప నదులు తో పాటు వాగులు పొంగి ప్రవహిస్తున్న%శీ%దున ఎలాంటి ప్రాణ నష్టం లేకుండా అప్రమత్తంగా ఉండాలని, అందుకోసం జిల్లా యంత్రాంగం సన్నదంగా ఉండాలని కలెక్టర్ అనుదీఫ్ ను మంత్రి తుమ్మల ఆదేశించారు.వాగులు చెరువుల్లో ఉప నదుల్లో చేపలు వేటకు వెళ్లే వారిని కట్టడి చేయాలని, రైతులు పశువులు కాపరులు వాగులు వంకలు దాటకుండా కట్టడి చేయాలని,వరదలతో పూర్తిగా నిండిన చెరువులు వద్ద కట్టలు తెగకుండా నీటి పారుదల శాఖ అధికారులు పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీఫ్ కు మంత్రి తుమ్మల దిశా నిర్దేశం చేశారు.